



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 సంచిక : 97 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ మంగళవారం 30 డిసెంబర్ 2025 పేజీలు : 12 వెల : 2/-




తెలంగాణా అసెంబ్లీ..

## కేసీఆర్ వద్దకు వెళ్లి పలకరించిన రేవంత్

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు దివంగత మాజీ ఎమ్మెల్యేలు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, కొండా లక్ష్మారెడ్డిలకు సంతాప తీర్మానాలను సభలో ప్రవేశపెట్టారు. అనంతరం మిగతా .. 2లో..

భారత ప్రభుత్వానికి

## లలిత్ మోదీ క్షమాపణలు



**విశ్వం వాయిస్ న్యూస్ :** మనీలాండరింగ్ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటూ బ్రిటన్‌కు పరారైన ఐపీఎల్ ఫౌండర్ లలిత్ మోదీ భారత ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పారు. ఇటీవల విజయ్ మాల్యాతో కలిసి చేసుకున్న పార్టీలో లలిత్ మోదీ మాట్లాడుతూ.. తాము అతిపెద్ద పలాయన వాదులమంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మిగతా .. 2లో..

ఏపీలో కొత్త జిల్లాల ఏర్పాటుకు

# క్యాబినేట్ ఆమోదం




జనవరి ఒకటి నుండి కొత్త మార్పులు అమలు

పరిపాలన ప్రజలకు చేరువయ్యేలా చర్యలు : సీఎం చంద్రబాబు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లాల పునర్విభజన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయంతో కొత్తగా మదనపల్లె, మార్కాపురం, రంపచోడవరం జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. దీంతో రాష్ట్రంలోని జిల్లాల సంఖ్య 28కి పెరగనుంది. దీనికి సంబంధించి ఎల్లుండి తుది గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. అన్నమయ్య జిల్లాలోని రాయచోటిని మదనపల్లె కొత్త జిల్లాకు, రాజంపేటను కడప జిల్లాకు, రైల్వే కోడూరును తిరుపతి జిల్లాకు, గూడూరును తిరుపతి జిల్లా నుంచి నెల్లూరులో కలిపే ప్రతిపాదనలకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. మరోవైపు కొత్తగా 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రి వర్గం ముగిశాక వివిధ తాజా పరిణామాలపై సీఎం చంద్రబాబు చర్చించారు. విధిలేని పరిస్థితుల్లోనే రాయచోటిని జిల్లా కేంద్రంగా మార్చాల్సి వచ్చిందని సీఎం తెలిపారు. రాయచోటి కేంద్రంగా జిల్లా కోసం మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి పోరాడుతున్నారని, ఒక్క మిగతా .. 2లో..

## అన్ని దేవాలయాల్లో శ్రీవారి సేవకులు తరహా విధానం

రెవెన్యూ సేవలు సులభంగా అందాలి... సర్వేలో తప్పిదాలు దొర్లకూడదు

ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖలపై జరిపిన సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలోని అన్ని దేవాలయాలు శ్రీవారి సేవకుల తరహా విధానాన్ని అవలంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవదాయ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. రెవెన్యూ, వ్యవసాయం, పౌరసరఫరాలు, వైద్యారోగ్యం, రవాణా, అగ్నిమాపక, దేవదాయ సహా పలు శాఖల పనితీరుపై చర్చించారు. క్షేత్ర స్థాయిలో ఆయా శాఖల పనితీరు ఏ విధంగా ఉందనే మిగతా .. 2లో..

బంగ్లాదేశ్ చొరబాటుదారులు

## ఎక్కడున్నా పంపించేస్తాం

కేంద్ర హోంమంత్రి అమిత్ షా



**విశ్వం వాయిస్ న్యూస్ :** బంగ్లాదేశ్ చొరబాటుదారులు అస్సాంలోనే కాకుండా.. దేశంలో ఎక్కడున్నా పంపించేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. అస్సాంలో నిర్వహించిన బహిరంగ ర్యాలీలో పాల్గొన్న అమిత్‌షా మాట్లాడుతూ.. మిగతా .. 2లో..

అమెరికాలో

## రోడ్డు ప్రమాదం

ఇద్దరు తెలుగు యువతుల మృతి



**విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తెలుగు యువతులు మృతిచెందారు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా గార్లకు చెందిన పులఖండం మేఘనారాణి (25), మిగతా .. 2లో..

న్యాయ వ్యాజ్య విధానం-2025పై

## మంత్రి వర్గ ఉపసంఘం భేటి

జీవోఎం కు హాజరైన మంత్రులు ఎన్ఎండి ఫరూక్, నాదేండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, సత్య కుమార్ యాదవ్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాజ్య విధానం (లిటిగేషన్ పాలసీ) -2025" ను పరిశీలించడానికి ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం మొదటిసారి భేటీ అయింది. సోమవారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్,రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్,పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌లు న్యాయశాఖ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు.సమావేశానికి హోంమంత్రి వంగలపూడి అనిత కొన్ని అనివార్య కారణాల వల్ల హాజరు కాలేదు. కోర్టులలో అనవసర వ్యాజ్యాలను తగ్గించడం, సమస్యలకు సకాలంలో ప్రభావవంతమైన, ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాన్ని చూపడం, ప్రభుత్వ విభాగాలలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో మంత్రివర్గ ఉప సంఘం ను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.ఇందులో భాగంగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాజ్య విధానం- 2025" (ఏపీ స్టేట్ లిటిగేషన్ పాలసీ)పై పలు నిర్ణయాలను రూపొందించడంలో భాగంగా మిగతా .. 2లో..



## ఢిల్లీలో రెడ్ అలర్ట్...

విమాన సర్వీసులకు అంతరాయం

**విశ్వం వాయిస్ న్యూస్ :** దేశ రాజధానిని పొగమంచు కప్పేసింది. అతి సమీపంలోని వాహనాలు సైతం కనిపించని పరిస్థితి ఎదురవడంతో వాతావరణ శాఖ దిల్లీలో రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదివారం అర్ధరాత్రి నుంచి వాతావరణం దారుణంగా మారడంతో రోడ్డు, రైలు, వాయు మార్గాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఉత్తరాది రాష్ట్రాలైన పంజాబ్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, బిహార్‌లను దట్టమైన పొగమంచు కప్పేసిందని, ఉపగ్రహ చిత్రాల ద్వారా మిగతా .. 2లో..

ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగంలో

## అలసత్వం వహిస్తే సహించేది లేదు

మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



**అమరావతి/ వెలగపూడి సచివాలయం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు వెలగపూడి సచివాలయంలో మంత్రి డీఎస్ బీవీ స్వామి అధ్యక్షతన ఎస్సి సబ్ ప్లాబ్ నిధుల వినియోగంపై నోడల్ ఏజెన్సీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పలువురు హెచ్వోడీలు గైర్హాజరుకావడంపై మంత్రి డీఎస్ బీవీ స్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్వోడీలు సమావేశానికి రాకపోవడం పేద, బలహీన వర్గాల ప్రజల పట్ల వారికున్న నిర్లక్ష్యానికి అద్దం పడుతోందన్నారు. హెచ్వోడీలు నోడల్ ఏజెన్సీ సమావేశానికి ఎందుకు రారు? సాంఘిక సంక్షేమ శాఖ అంటే అధికారులకు అంత చిన్న చూపా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్వోడీలు తప్పనిసరిగా నోడల్ ఏజెన్సీ సమావేశానికి హాజరు కావాలన్నారు. పేద బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషికి అధికారులు తమ వంతు తోడ్పాటు అందించాలన్నారు. అనంతరం ఈ ఏడాది ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగంపై డిపార్ట్మెంట్ల వారీగా వివరాలను మంత్రి అధికారులను మిగతా .. 2లో..

## ఈ ఏడాది క్రైమ్‌రేట్ చాలా తగ్గింది

ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** గతేడాదితో పోలిస్తే ఈసారి రాష్ట్రంలో క్రైమ్‌రేట్ చాలా తగ్గిందని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. 2025లో పోలీసుల పనితీరుపై నివేదికను డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. "మహిళలకు రక్షణ, మత్తు పదార్థాల రవాణా, సెల్‌ఫోన్ల రికవరీలో పురోగతి ఉంది. సాంకేతిక ద్వారా నేరాలను మరింత తగ్గించేలా పోలీసులు చర్యలు ఉన్నాయి. పదేళ్లలో పోలీసింగ్ ఎలా ఉంటుందనే దానిపై 2 రోజుల వర్క్‌షాపు నిర్వహిస్తాం. పోలీసు విధుల్లో మార్పులు, సాంకేతికత అందిపుచ్చుకోవడంపై వివరిస్తాం. సంక్రాంతి పండుగ తర్వాత వర్క్‌షాప్ ఉంటుంది. సరికొత్త పోలీసింగ్ మిగతా .. 2లో..

## ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో అగ్ని ప్రమాదం..

రెండు ఏసీ బోగీలు దగ్ధం, ఒకరి మృతి - అర్ధరాత్రి మంటలు - రైల్లో కలకలం - చలిలో ప్రయాణికుల అవస్థలు



**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** విశాఖపట్నం దువ్వాడ మీదుగా ఎర్నాకుళం వెళ్లే ఎర్నా కుళం ఎక్స్‌ప్రెస్‌లో తీవ్ర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. అర్ధరాత్రి ఒకటిన్నర గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి రైలులోని రెండు ఎయిర్ కండిషన్ బోగీలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో ఒక ప్రయాణికుడు సజీవ దహనమయ్యాడు. ఘటనతో రైలులో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. ఆదివారం రాత్రి దువ్వాడ మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

# క్యాబినేట్ ఆమోదం

నియోజకవర్గాన్ని జిల్లా చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాజంపేట వాసులు కడపను కోరుకుంటున్నారని, రైల్వేకోడూరు వాసులు తిరుపతి కోరుకుంటున్నారని సీఎం అన్నారు. రాయచోటి మార్పు తప్పట్లేదన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం మార్పు తప్పలేదని వివరించారు. ఆదోని 2 మండలాల ఏర్పాటుపై భేటీలో చర్చ సాగింది. మూడు మండలాల ఏర్పాటుపై చర్చ జరగగా, 2 మండలాలకే పరిమితం చేయాలని నిర్ణయించారు. నెల్లూరులో రెవెన్యూ డివిజన్ ఒక చోట, డీఎస్పీ పరిధి మరో చోట ఉండడంపై చర్చ సాగింది. 2025లో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టామని సీఎం వివరించారు. 2026లో మరింత బాగా పనిచేయాలని సీఎం సూచించారు. ఈ సందర్భంగా ఏడాదిలో సాధించిన పాలనా విజయాలను సీఎం చంద్రబాబు చదివి వినిపించారు.

# అన్ని దేవాలయాల్లో శ్రీవారి సేవకులు తరహా విధానం

అంశంపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాల్లో స్థానికంగా వాలంటీర్లను నియమించుకోవాలి. శ్రీవారి సేవకుల తరహాలోనే అన్ని దేవాలయాల్లో సేవలు చేసే వారిని గుర్తించాలి. వారి జాబితాను సిద్ధం చేయాలి.. వారి సేవలను వినియోగించుకోవాలి. భగవంతుని సేవ చేసేందుకు చాలా మంది భక్తులు ముందుకు వస్తారు. ఇలా ముందుకు వచ్చిన వారిని ప్రోత్సహించండి. శ్రీశైలంలోనూ ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నారు. అదే విధంగా పీహెచ్సీలు, అర్బన్ పీహెచ్సీ, సీహెచ్సీలు మొదలుకుని జిల్లా ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు ఉండాలి. పరిశుభ్రతతో ఉండాలి. కలెక్టర్లు రెగ్యులర్ అంశాలపై ఫోకస్ చేస్తూనే... కీలకమైన శాఖలు, విభాగాలపై మరింత శ్రద్ధ పెట్టాలి. ప్రజలు నిత్యం సందర్శించే ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వాస్పత్రుల్లో క్షేత్ర స్థాయి పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ఉండాలి. రోగాల బారిన పడి వచ్చే వారికి మంచి సేవలు అందించాలి. డాక్టర్లు అందరూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. సర్వేలు చేపట్టే విషయంలో ఎలాంటి తప్పిదాలు జరగకూడదు. సర్వే చేయించుకునే వారు ఇబ్బందులు పడకూడదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రెవెన్యూ యంత్రాంగం పని చేయాలి. రెవెన్యూ శాఖకు కొన్ని విషయాల్లో ఉన్న చెడ్డ పేరు తొలగించుకునేలా చేయాలి.

**ధాన్యం కొనుగోళ్లల్లో ఫిర్యాదులు రాకూడదు**

భూసార పరీక్షలు నిర్వహించాలి. పరీక్షల అనంతరం మట్టిలో పోషక విలువలు ఏ మేరకు ఉన్నాయి... ఆ మట్టి ఎంత సారవంతంగా ఉందనే విషయాన్ని గుర్తించాలి. ఎరువుల వినియోగం వల్ల భూసారం తగ్గినా... కలుషితమైనా సమాచారాన్ని రైతులు అందరికీ తెలియజేయాలి. తక్కువ యూరియా వినియోగించుకున్నా... పంటలు ఎలా పండుతాయో వివరించాలి. ప్రజల ఆరోగ్యం బాగుండాలంటే.. ఎలాంటి ఉత్పత్తులు పండించాలో రైతులకు అవగాహన కల్పించాలి. మెరుగైన ప్రజారోగ్యం కోసం వ్యవసాయ, వైద్యారోగ్య శాఖలు కలిసి పని చేయాలి. క్షేత్ర స్థాయిలో ఉండే ఆర్ఎస్కే-పీహెచ్సీలు కలిసి పని చేయండి. దీనిపై వ్యవసాయ, వైద్యారోగ్య శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పూర్తి స్థాయి ఫోకస్ పెట్టాలి. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఫిర్యాదులు రాకుండా చూసుకోండి. ఎక్కడైనా మిల్లర్లు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని ప్రయత్నిస్తే... నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోండి. రవాణా శాఖ కూడా తన పనితీరును మరింత మెరుగు పరుచుకోవాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. అగ్నిమాపక శాఖ పనితీరు బాగుంది.. అభినందనలు. ఈ సమీక్షలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**రాయచోటి అభివృద్ధికి సీఎం చంద్రబాబు హామీ**
**మంత్రి మండిపల్లిని పిలిపించి భరోసా ఇచ్చిన సీఎం**

జిల్లాల పునర్విభజన అంశాలలో భాగంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డినీ సీఎం చంద్రబాబు నాయుడు గారు భరోసా నిచ్చారు. ఈ నేపథ్యంలో సీఎంఓ నుండి ఫోన్ కాల్ రావడంతో, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ముఖ్యమంత్రిని కలిశారు. ఈ భేటీలో రెవెన్యూ శాఖ మంత్రి సత్యప్రసాద్, సీనియర్ మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఉన్నారు. రాయచోటి అగ్రగామిగా నిలిచేలా ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు గారు హామీ ఇచ్చారు. రాయచోటిపై తనకున్న అనుబంధం, మమకారం గురించి ముఖ్యమంత్రి ఈ సందరరేగా గుర్తుచేశారు. గతంలో రూపొందించిన ప్రణాళికల ప్రకారమే రాయచోటిని ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు, పరిపాలనా సదుపాయాలతో రాయచోటి మరింత ముందుకు సాగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, రాయచోటిలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు గారు మంత్రి మండిపల్లికి స్పష్టం చేశారు. రాయచోటి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా మరింత కృషి చేస్తానని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

# కేసీఆర్ వద్దకు వెళ్లి పలకరించిన రేవంత్

సభ్యులు సంతాపం తెలిపారు. ఈ సమావేశాలకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కేసీఆర్ వద్దకు రేవంత్‌రెడ్డి వెళ్లి బాగున్నారా అని పలకరించారు. ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ ఆయనకు పలకరించి అభివాదం చేశారు. సంతాప తీర్మానాల అనంతరం కేసీఆర్ సభ నుంచి వెళ్లిపోయారు. జీహెచ్‌ఎంసీలో ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీల విలీనం, జీహెచ్‌ఎంసీ పరిధి పెరిగినందున వార్డుల సంఖ్య 150 నుంచి 300కి పెంపు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు, తెలంగాణ జీఎస్టీ సవరణ, ఉద్యోగుల హేతుబద్ధీకరణ తదితర అంశాలకు చట్టబద్ధత కల్పించనున్నారు. తొలిరోజు సభ వాయిదా అనంతరం బీఏసీ సమావేశం నిర్వహించనున్నారు. శాసనసభ, మండలి ఎన్నిరోజులపాటు నిర్వహించాలనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు.

### బంగ్లాదేశ్ చొరబాటుదారులు

# ఎక్కడున్నా పంపించేస్తాం

పొరుగు దేశం నుంచి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు ఇక్కడి ప్రజల సంస్కృతి, గుర్తింపులపై బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. అటువంటి వారిని కాంగ్రెస్ ఓటు బ్యాంకుగా భావిస్తోందన్నారు. ఆ ఓటుబ్యాంకును రక్షించుకునేందుకే ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తోందని ఆరోపించారు. అస్సాంలో కాంగ్రెస్ ఎన్నోఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని అమిత్ షా అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం ప్రజల సాంస్కృతిక గుర్తింపును కాపాడటమే కాకుండా రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపైనా దృష్టి పెట్టారన్నారు. బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఆక్రమించుకున్న లక్షకు పైగా బిఘాల భూమిని ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విడిపించిందని అమిత్ షా అన్నారు. రాష్ట్రంలో పాగా వేసిన చొరబాటుదారులను పూర్తిగా నిర్మూలించడానికి భాజపాకు మరో అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. గత 11 ఏళ్లలో భాజపా ప్రభుత్వం రాష్ట్రంలోని పలు మిలిటెంట్ సంస్థలతో శాంతి ఒప్పందాలు చేసుకుందన్నారు.

### అమెరికాలో

# రోడ్డు ప్రమాదం

ముల్కనూరుకు చెందిన కడియాల భావన (24) మూడేళ్ల క్రితం అమెరికా వెళ్లారు. అక్కడ ఎమ్మెస్ పూర్తిచేసి ప్రస్తుతం ఉద్యోగాన్వేషణలో ఉన్నారు. మేఘన, భావన సహా మొత్తం 8 మంది స్నేహితులు రెండు కార్లలో కాలిఫోర్నియాలో టూర్‌కి బయల్దేరారు. ఈ క్రమంలో అలబామా హిల్స్ రోడ్డులో మలుపు వద్ద మేఘన, భావన ప్రయాణిస్తున్న కారు లోయలో పడింది. దీంతో వారిద్దరూ మృతిచెందారు. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఈ ప్రమాదం చోటుచేసుకుంది. యువతుల మృతితో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

### భారత ప్రభుత్వానికి

# లలిత్ మోదీ క్షమాపణలు

మారిన విషయం తెలిసిందే. దీంతో లలిత్ మోదీ, విజయ్ మాల్యా దేశాన్ని మోసం చేసి, పారిపోవడమే కాకుండా విదేశాల్లో భారత్‌ను బహిరంగంగా అపహాస్యం చేస్తున్నారని నెటిజన్లు మండిపడ్డారు. దీనిపై లలిత్ మోదీ స్పందిస్తూ.. తాను ఎవరి మనోభావాలను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఆ వ్యాఖ్యలు చేయలేదన్నారు. తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని.. తనకు భారత ప్రభుత్వం అంటే చాలా గౌరవం ఉందని పేర్కొన్నారు. కాగా బ్యాంకులను మోసం చేసిన కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటూ దేశం నుంచి పరారై లండన్‌లో ఉంటున్న విజయ్ మాల్యా 70వ పుట్టిన రోజు ఇటీవల జరిగింది. దీనికి హాజరైన లలిత్ మోదీ మాల్యాతో వీడియో తీసుకుంటూ.. తాము అతిపెద్ద పలాయనవాదులుగా నిలిచామని వ్యాఖ్యానించారు. ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. 'లెట్స్ బ్రేక్ ద ఇంటర్నెట్ డౌన్ ఇన్ ఇండియా ఎగెయిన్ (మళ్లీ భారత్‌లో ఇంటర్నెట్‌ను బద్దలు కొడదాం)' అని క్యాప్షన్ పెట్టారు. లలిత్ మోదీ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వశాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. దేశం నుంచి పారిపోయిన ఇద్దరు నిందితులను భారత్‌కు తిరిగి తీసుకురావడానికి బ్రిటన్ ప్రభుత్వంతో దౌత్యపరమైన చర్చలు జరుపుతున్నామని తెలిపింది.

### న్యాయ వ్యాజ్య విధానం-2025పై

# మంత్రి వర్గ ఉపసంఘం భేటి

మంత్రులు తొలిసారి సమావేశమయ్యారు. ఈ సందరరేగా న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడారు.అనవసరమైన వ్యాజ్యాలను తగ్గించడానికి, కోర్టులపై అధిక భారాన్ని నివారించడానికి, పాలన సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, పరిపాలనా స్థాయిలో వివిధ పద్ధతులను సమీక్షించి మంత్రుల సంఘం సూచనలు చేస్తుందని మంత్రి తెలిపారు.ముందస్తు కేసు నిర్వహణ ద్వారా అప్పీళ్లను న్యాయంగా దాఖలు చేయడానికి, విధానపరమైన జాప్యాలను తొలగించడానికి చర్యలను కూడా మంత్రుల సంఘం సూచిస్తుందని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాన్ని సమీక్షించడం, ప్రోత్సహించడం,లోక్ అదాలత్‌లను సంస్థాగతీకరించడం తదితర అంశాలపై కూడా పూర్తి స్థాయిలో దృష్టి సారించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. న్యాయశాఖ ను మరింత పటిష్టం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతుందని న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తదుపరి జీవోఎం సమావేశం నాటికి ప్రభుత్వ శాఖల వారీగా పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు తెప్పించాల్సిందిగా న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవికి సూచించారు. గుజరాత్, కరా?టక రాష్ట్రాల లిటిగేషన్ పాలసీ వివరాలు కూడా మంత్రివర్గ ఉప సంఘానికి తెలియ జేయాలని కార్యదర్శిని ఆదేశించారు.

**ప్రజాభీష్టం మేరకే జిల్లాల్లో మార్పులు.. ఏపీ క్యాబినెట్ నిర్ణయాలు ఇవే..**

క్యాబినెట్‌లో 24 అంశాలను చర్చించి ఆమోదం తెలిపినట్లు ఆంధ్రప్రదేశ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాలను మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్‌తో కలిసి అనగాని వెల్లడించారు. సాంఘిక సంక్షేమ శాఖలో రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కల్పించామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఆమోదించామన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లాల ఏర్పాటులో మార్పులు, చేర్పులు చేసినట్లు తెలిపారు. 9 జిల్లాల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదని.. 17 జిల్లాల్లో కొన్ని మార్పులు చేసినట్లు వెల్లడించారు. ప్రజల కోరిక మేరకు డివిజన్లు, మండలాలు మార్చామన్నారు. గత ప్రభుత్వం సరిగా ఆలోచించకుండా జిల్లాల విభజన చేసిందని విమర్శించారు. గతంలో పారదర్శకంగా చేసుంటే ఈ సమస్యలు వచ్చేవి కావని మంత్రులు నాదెండ్ల, సత్యకుమార్ వ్యాఖ్యానించారు.

**వారి ఫొటోలు ఉండవు: సత్యప్రసాద్**

"గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలు ఉన్నాయి. గ్రేటర్ సిటీలుగా అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు. రాజముద్రతో 21.8 లక్షల పాస్‌బుక్‌లు పంపిణీ చేస్తున్నాం. జవనరి 9లోగా పాస్‌బుక్‌ల పంపిణీ పూర్తి చేస్తాం. తప్పులు సరిచేశాకే పాస్‌బుక్‌లు ఇవ్వాలని ఆదేశించాం. పాస్‌బుక్‌లపై గత పాలకుల ఫొటోలు తొలగించాం. పోలవరం పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. రాయచోటిని మరింత అభివృద్ధి చేసేందుకు సీఎం హామీ ఇచ్చారు. మంత్రి మండిపల్లిని పిలిచి సీఎం చంద్రబాబు ఓదార్చారు. పరిపాలనా సౌలభ్యం కోసం నిర్ణయాలు తీసుకున్నాం" అని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

**కేంద్రం నుంచి సంపూర్ణ మద్దతు: సత్యకుమార్**

"ఆర్థిక సమస్యలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం ముందుకెళ్తున్నాం. గతంలో జరిగిన విధ్వంసకర చర్యలను సరి చేస్తున్నాం. మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టాం. మౌలిక వసతుల కోసం దాదాపు రూ. 3 లక్షల కోట్లను ఖర్చు చేస్తున్నాం. కొప్పర్తి, ఓర్వకల్లుకు పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వరకు రోడ్డు వెళ్తుంది. కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోంది. గత ప్రభుత్వం మాదిరిగా పథకాలకు తమ పేర్లను కాకుండా.. మహనీయుల పేర్లను పెడుతున్నాం. దీనిపైనా మంత్రివర్గంలో చర్చ జరిగింది" అని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

**రహదారుల కోసం భారీగా నిధులు: నాదెండ్ల మనోహర్**

"ఈ ఏడాదిలో ప్రభుత్వపరంగా చాలా కార్యక్రమాలను అమలు చేశాం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి దిగ్విజయంగా చేసిన పనులు గురించి చర్చించాం. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ. 50 వేల కోట్ల వరకూ ఎన్టీఆర్ భరోసా పేరిట పింఛన్లు అందించాం. సచివాలయాల విషయంలోనూ చాలా మార్పులు చేశాం. ఇప్పటి వరకు రూ. 1200 కోట్లు వెచ్చించి రోడ్లను వేశాం. రూ. 2,500 కోట్లు మంజూరు చేసి రోడ్లను మరమ్మతు చేయిస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రతి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం తీసుకొచ్చారు. విశాఖలో పెద్ద ఎత్తున పెట్టుబడులను సీఎం చంద్రబాబు నాయకత్వంలో తీసుకొచ్చాం. ఐటీ సేవలను మరింత విస్తృతం చేసి అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేశాం. పోలీసు శాఖను బలోపేతం చేశాం. గ్రామ, వార్డు సచివాలయాలను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుగా మారుస్తున్నాం" అని మనోహర్ తెలిపారు.

**క్యాబినెట్ నిర్ణయాలు ఇవే..**

విశాఖలో ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయింపు
పెనుగొండను వాసవీ పెనుగొండగా మార్చేందుకు ఆమోదం
మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం కలిపి జిల్లా
బనగానపల్లె, అడ్డరోడ్డును డివిజన్లగా ఏర్పాటు
చేర్పులు, మార్పులన్నీ జనవరి 1 నుంచి అమల్లోకి
అన్నమయ్య జిల్లా పేరు అలాగే ఉంటుంది.. జిల్లా కేంద్రం మాత్రం మదనపల్లె
అద్దంకి నియోజకవర్గం బాపట్ల జిల్లా నుంచి ప్రకాశం జిల్లాకు మార్పు
ప్రకాశం జిల్లాలో అద్దంకి సబ్‌డివిజన్‌లోనే దర్శి నియోజకవర్గం
రాజంపేటను కడప జిల్లాలో, రైల్వేకోడూరును తిరుపతి జిల్లాలోకి, కడపలోకి సిద్ధవటం, ఒంటిమిట్ట మార్పు
ప్రత్యేక రెవెన్యూ డివిజన్‌గా మడకశిర

# ఢిల్లీలో రెడ్ అలర్ట్...

ఈ విషయం వెల్లడైందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు దిల్లీ ప్రభుత్వం తీసుకొచ్చిన కఠినమైన చర్యలు అమల్లోకి వచ్చాయి. సోమవారం తెల్లవారుజామున దిల్లీ వ్యాప్తంగా గాలి నాణ్యత సూచీ 403గా నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెల్లడించింది. వివేక్ విహార్ (460), ఆనంద్ విహార్ (459), రోహిణి (445), వజీర్‌పూర్ (444) ఏక్యూఐలతో అత్యంత ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నాయన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో కాలుష్య స్థాయిలు తీవ్రమైన జోన్‌లోకి ప్రవేశిస్తున్నందున నియంత్రణ చర్యలను ముమ్మరం చేస్తున్నామన్నారు. విజిబిలిటీ తగ్గిపోవడంతో రైలు, విమాన సర్వీసుల్లో జాప్యం నెలకొన్నట్లు అధికారులు వెల్లడించారు. తీవ్రమైన పొగమంచు వల్ల రాజధాని ఎక్స్‌ప్రెస్, వందేభారత్, జన శతాబ్దితో సహా పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయన్నారు. దిల్లీ విమానాశ్రయం సైతం ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేసింది. విమానాల రద్దు, ప్రయాణ సమయాల్లో మార్పుల గురించి తెలుసుకోవడానికి తమ అధికారిక వెబ్‌సైట్లను తనిఖీ చేయాలని విమానయాన సంస్థలు ప్రయాణికులకు సూచించాయి. ప్రయాణికులు విమానాల సమాచారాన్ని తెలుసుకునేందుకు వీలుగా పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సోమవారం అన్ని విమానయాన సంస్థల కస్టమర్ సపోర్ట్ ఫోన్ నంబర్‌లను విడుదల చేసింది.

### ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగంలో

# అలసత్వం వహిస్తే సహించేది లేదు

అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది ముగుస్తున్నా కొన్ని డిపార్ట్మెంట్లు సబ్ ప్లాన్ నిధుల వినియోగంలో ఎందుకు వెనుకబడి ఉన్నాయని ప్రశ్నించారు. ఎస్సి సబ్ ప్లాన్ నిధులు 100 శాతం ఖర్చు చేయాలని, నిధుల వినియోగంలో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. సబ్ ప్లాన్ నిధుల వినియోగానికి అంచనాలు రూపొందించేటప్పుడు ఊహాగానాలతో లెక్కలు వేయకుండా క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి నిర్దిష్టమైన ప్రణాళికలతో అంచనాలు రూపొందించాలన్నారు. ఎస్సీ కాలనీల్లో సిసి రోడ్లు, త్రాగునీటి సౌకర్యాలపై మరింత దృష్టి సారించాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులకు సూచించారు.

# ఈ ఏడాది క్రైమ్‌రేట్ చాలా తగ్గింది

కనిపించేలా వర్క్‌షాప్ ద్వారా తెలియజేస్తాం. చట్టానికి అందరూ సమానమే. వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు తీసుకుంటాం. ఎప్పటికప్పుడు నిఘా ఉంచి మావోయిస్టులను పట్టుకున్నాం. సైబర్ నేరాలకు సంబంధించి చైనాలో పెద్ద ముఠాలున్నాయి. మోసం జరిగిన వెంటనే చైనాకు నగదు వెళ్లిపోతోంది. ఇలాంటి కేసుల్లో నగదు వాపస్ అనేది కష్టమైన పని. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. మహిళలకు రక్షణ, గంజాయి రవాణా, నేరాల నియంత్రణకు ప్రాధాన్యం ఇస్తాం" అని డీజీపీ స్పష్టం చేశారు.

# ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో అగ్ని ప్రమాదం..

నుంచి బయల్దేరిన ఈ రైలు అనకాపల్లికి ఆలస్యంగా చేరింది. అక్కడి నుంచి బయల్దేరిన తర్వాత నర్సింగబల్లి సమీపంలో బీ-ఒకటి ఎయిర్ కండిషన్ బోగీకి బ్రేకులు పట్టేయడంతో అగ్నికీలలు వ్యాపించినట్లు సమాచారం. ప్యాంట్రీ బోగీకి ఆనుకుని ఉన్న బీ-ఒకటి, ఎం-రెండు బోగీల్లో వేగంగా మంటలు వ్యాపించాయి. ఈ పరిస్థితిని ఎలమంచిలి సమీపంలోని పాయింట్ వద్ద లోకో పైలట్లు గుర్తించి వెంటనే రైలును నిలిపివేశారు. సమాచారం అందుకున్న వెంటనే అనకాపల్లి, ఎలమంచిలి, నక్కపల్లి ప్రాంతాల నుంచి అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే అప్పటికే రెండు బోగీలు పూర్తిగా కాలిపోయాయి. బీ-ఒకటి బోగీలో ఒక ప్రయాణికుడు సజీవదహనం కాగా, మృతుడిని విశాఖపట్నానికి చెందిన చంద్రశేఖర్ సుందర్ (డెబ్బై)గా గుర్తించారు. ప్రమాదం నేపథ్యంలో రైల్వే ఉన్నతాధికారులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. విశాఖపట్నం మార్గంలో రైళ్ల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. అర్ధరాత్రి మూడున్నర గంటల తర్వాత కాలిపోయిన రెండు బోగీలను తొలగించారు. ప్రమాదంతో బోగీల్లోని ప్రయాణికులు చలిలోనే స్టేషన్‌లో ఎక్కువసేపు పడిగాపులు కాశారు. అనంతరం రైల్వే అధికారులు మూడు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులను సామర్లకోట రైల్వే స్టేషన్‌కు తరలించారు. అక్కడ కొత్తగా రెండు ఎయిర్ కండిషన్ బోగీలను జతచేసి రైలును ఎర్నాకుళం వైపు పంపించనున్నట్లు అధికారులు తెలిపారు.

### జపాన్ కామెంట్లతో..

# చైనా-తైవాన్ మధ్య ఉద్రిక్తతలు

**విశ్వం వాయిస్ న్యూస్ :** తైవాన్‌ను రక్షించేందుకు అవసరమైతే తాము రంగంలోకి దిగుతామని జపాన్ ప్రధాని సనాయె తకాయిచి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఉద్రిక్తతలను రాజేశాయి. తాజాగా చైనా దళాలు తైవాన్‌ను చుట్టుముట్టి భారీఎత్తున యుద్ధ విన్యాసాలు చేయనున్నట్లు ప్రకటించాయి. ఇప్పటికే ఆ దేశ వాయుసేన, నేవీ, రాకెట్ ఫోర్స్ దళాలు తైవాన్ సమీపంలోకి తరలించే పనిలో బీజింగ్ నిమగ్నమైంది. తాజాగా చైనాకు చెందిన పీఎల్ఏ ఈస్టర్న్ థియేటర్ కమాండ్ సీనియర్ కర్నల్ షి యీ మాట్లాడుతూ తాము 'జస్టిస్ మిషన్ 2025' పేరిట తైవాన్ జలసంధిలో యుద్ధ విన్యాసాలు చేయనున్నట్లు ప్రకటించారు. సముద్ర, గగనతల యుద్ధ సన్నద్ధతను పరీక్షించుకోవడం, ద్వీప సమూహాల బయట బ్లాకేడ్స్ నిర్వహించడం వంటివి చేయనున్నట్లు చెప్పారు. "తైవాన్‌లోని వేర్పాటువాద శక్తులకు ఇది బలమైన హెచ్చరిక జాతీయ సమైక్యత, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి చైనా తగిన చర్యలు తీసుకొంటుంది" అని చెప్పారు. మరోవైపు తైవాన్‌కు ఆయుధాలు విక్రయిస్తామని అమెరికా ప్రకటించిన కొన్ని రోజుల్లోనే చైనా తీవ్రంగా స్పందించింది. ఇప్పటికే బీజింగ్ 20 అమెరికా రక్షణ రంగ సంస్థలు, 10 మంది ఎగ్జిక్యూటివ్‌లపై ఆంక్షలు విధించింది.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం, 30 డిసెంబర్ 2025



www.viswamvoice.com

# ఉత్తమ ప్రదర్శనతో జిల్లాకు పేరుతేవాలి

## 72వ మహిళల అంతర్ జిల్లాల కబడ్డీ జట్టు ఎంపిక
## జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి బురిడి త్రిమూర్తులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వచ్చే నెల 2 నుండి 5వ తేదీ వరకు భీమవరం జిల్లా వీరవాసరంలో జరిగే అంతర్‌జిల్లాల మహిళా కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొనే జిల్లా జట్టు ఉత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లాకు పేరు తేవాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి బురిడి త్రిమూర్తులు పేర్కొన్నారు. అంతర్‌జిల్లాల మహిళా కబడ్డీ టోర్నమెంట్‌కు హాజరయ్యే జిల్లా జట్టును సోమవారం ఎంపిక చేశారు. స్థానిక ఎస్‌కెవిటి కళాశాలలో ఎంపిక కార్యక్రమం జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి బురిడి త్రిమూర్తులు ఆధ్వర్యంలో జరిగింది. జిల్లాలోని 19 మండలాల నుండి కబడ్డీ క్రీడాకారుణులు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శన చేసిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి బురిడి త్రిమూర్తులు మాట్లాడుతూ భీమవరంలో 2వ తేదీ నుండి 5వ తేదీ వరకు జరిగే 72వ మహిళల అంతర్ జిల్లాల కబడ్డీ టోర్నమెంట్‌లో జిల్లా నుండి పాల్గొనే జట్టును ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరిగిందన్నారు. వ్యాయమ ఉపాధ్యాయులు హాజరై జట్టును ఎంపిక చేశారన్నారు. ఈనెల 2న జరిగే టోర్నమెంట్‌కు హాజరయ్యే మహిళా జట్టుకు అవసరమైన కిట్‌లను అందజేసి టోర్నమెంట్‌కు పంపుతామని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుపాండ్య హాజరై జిల్లా జట్టును అభినందించారు. ఎస్‌కెవిటి పిడి కిషోర్‌బాబు, అసోసియేషన్ కోశాధికారి ఎస్‌వి కుమార్, ఫిజికల్ డైరెక్టర్‌లు వి.శ్రీ నివాస్, ఎస్ వీరబాబు, కె.గంగాధర్, సిహెచ్ సువర్ణ, ఎస్.ధనలక్ష్మి, పివి దుర్గ, మేఘేంద్రలు పాల్గొన్నారు.

**రాష్ట్ర కబడ్డీ జట్టుకు దుర్గారావు ఎంపిక**

జాతీయ కబడ్డీ టోర్నమెంట్‌లో రాష్ట్ర జట్టు తరపున ఆడేందుకు రాజమహేంద్రవరంకు చెందిన పివి దుర్గారావు ఎంపికయ్యారు. అంతర్ జిల్లాల కబడ్డీ టోర్నమెంట్‌లో మంచి ప్రతిభను కనబడిచిన దుర్గారావు రాష్ట్ర కబడ్డీ జట్టుకు ఎంపికయ్యారు. దుర్గారావును జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి బురిడి త్రిమూర్తులు సోమవారం అభినందించారు. అంతర్‌రాష్ట్ర కబడ్డీ పోటీలలో మంచి ప్రదర్శన ఇవ్వడం ద్వారా జాతీయ జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

### పరస్పర ఘర్షణలకు దారి తీసే ఫ్లెక్సీల ఏర్పాటుపై

# చర్యలు తీసుకోవాలి

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసిన కూటమి నాయకులు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఒక పార్టీ ప్రదర్శన ఫ్లెక్సీలపైన, మరొక పార్టీ ఫ్లెక్సీలు పెడుతూ పరస్పర ఘర్షణ లకు దారి తీసేలా వ్యవహరి స్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రాయవరం మండల బిజెపి, జనసేన కూటమి నాయ కులు రాయవరం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతులు సమర్పించారు. వారు తెలిపిన వివరాల మేరకు, రాయవరం మండలం పసలపూడి గ్రామంలో బిజెపి, జనసేన ఫ్లెక్సీలపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందరేగా ఫ్లెక్సీ ఏర్పాటు చేసారని, ఫ్లెక్సీలు పై పెక్సీలు పెట్టడం ఇదేమి కొత్త కాదని ఏప్రిల్ నెలలో ఇదే విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకొచ్చామని అనంతరం అధికారులు వెంటనే స్పందించి ఆ ఫ్లెక్సీలను తొలగించేలా చర్యలు తీసుకుని, ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చినప్పటికీ మరలా అవే సంఘటనలు పునారావ ృతం కావడం దురదృష్టకరమని అన్నారు. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే ముందు ముందు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీల మధ్య విభేదాలు పెరిగి ఘర్షణకు దారితీసే అవకాశం ఉంటుందని ఇందు నిమిత్తమై అధికారుల దృష్టికి తీసుకొచ్చామని, అధికారులు తగు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు శాకా దుర్గా శ్రీనివాస్, పసలపూడి జనసేన గ్రామ అధ్యక్షుడు ఇమ్మిడిశెట్టి శివయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు చాత్రాతి జానకి రాంబాబు, బిజెపి సీనియర్ నాయకులు చిరట్ల సుబ్బారావు, చింతా తమ్మిరెడ్డి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మద్దిపాటి బ్రహ్మయ్య చౌదరి, మద్దా మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కార్నివాల్ నగరవాసులకు వినోదం

## ఘనంగా ఆర్ఎంసి కార్నివాల్ ముగింపు వేడుకలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నగరంలోని సుబ్రహ్మణ్య మైదానం నందు నిర్వహించిన ఆర్ఎంసి (ఆర్ఎంసి) కార్నివాల్ వేడుకలు ఆదివారం అత్యంత ఘనంగా ముగిశాయని మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. రెండు రోజులపాటు కొనసాగిన ఈ కార్నివాల్‌కు నగర ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు కుటుంబ సమేతంగా కార్నివాల్‌కు విచ్చేసి ఆహ్లాదకరమైన వాతావరణంలో వేడుకలను ఆస్వాదించారు. చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన గేమ్స్, వివిధ రకాల ఫుడ్ స్టాల్స్, ఆకర్షణీయమైన సెల్ఫీ స్పాట్స్ ప్రజలను ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయని కమిషనర్ తెలిపారు. నగరవాసులకు వినోదంతో పాటు సామాజిక అనుసంధానం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్నివాల్‌ను నిర్వహించామని, ప్రజల ఉత్సాహభరితమైన పాల్గొనడం కార్యక్రమ విజయానికి నిదర్శనమని రాహుల్ మీనా పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ నగర ప్రజలకు ఇలాంటి సాంస్క ృతిక, వినోద కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

### మదర్ థెరిసా ఫైన్ ఆర్ట్స్ అకాడమీ

# 19వ వార్షికోత్సవ వేడుకలు

## చిన్నారులకు రాష్ట్రస్థాయిలో ఆన్లైన్ ప్రోత్సాహక పోటీల





**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట పట్టణ పరిదిలో ఉన్న మదర్ థెరిసా ఫైన్ ఆర్ట్స్ అకాడమీ (శ్రీ సత్య డ్రాయింగ్ అకాడమీ) 19వ వార్షికోత్సవ వేడుకలు స్థానిక కల్యాణ మండపం లో ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా అకాడమీ అధ్యక్షులు మం దపల్లి సత్యానందం మాట్లాడుతూ నవంబర్ నెలలో రాష్ట్ర స్థాయిలో చిత్రాలేఖనం, క్రాఫ్ట్, నృత్యం, పాటలు, సాంప్రదాయ దుస్తులు వంటి అంశాలతో ఆన్లైన్ పోటీలు నిర్వహించరన్నారు. అందులో సుమారు 1200 మంది చిన్నారులు పాల్గొనగా అందులో 200 మంది చిన్నారులు విజేతలు గా నిలిచారు వీరికి వార్షికోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేశారు. వీటితో పాటు వృద్దులకు, వితంతువులకు బియ్యం పంపిణి చేసారు. జీవ వైవిద్యం పై అవగాహన కల్పించే విధంగా చిన్నారులు గీసిన చిత్రాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం రేవతి ఫౌండేషన్ కి చెందిన కృష్ణ సాయి కు మదర్ థెరిసా సేవా పురస్కారం అందించారు. ముఖ్య అతిధులుగా కృష్ణ సాయి , లయన్స్ క్లబ్ రీజనల్ డైరెక్టర్, వీడియోగ్రాఫర్ చక్క రాంబాబు , కాట్రేనికోనకు చెందిన ప్రముఖ చిత్రకారుడు అంజి అకోండి, ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఇందుగమెల్లి సౌదాగర్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 6 నుండి 18 వరకు సారస్

## విమెన్ ఫ్రెండ్లీ, ఎకో ఫ్రెండ్లీ వేదికలుగా ఉండాలి : జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



గుంటూరు, డిసెంబరు 29 : సారస్ (సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ) ప్రదర్శనను జనవరి 6వ తేదీ నుండి 18వ తేదీ వరకు గుంటూరులో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు పట్టణంలో నర్సరావుపేట రహదారిలో రెడ్డి కళాశాల ఎదురుగా ఉన్న స్థలంలో ప్రదర్శన శాలల ఏర్పాటు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా జాతీయ స్థాయి సారస్ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ఆయా రాష్ట్రాల సంస్క ృతులను ప్రతిబింబించే చేనేతలు, హస్తకళలు, ఇతర సామగ్రిని ప్రదర్శించడం, విక్రయించడం జరుగుతుందని తెలిపారు. మినీ భారత సాంస్కృతిక, కళా సమ్మేళనంను తలపిస్తుందని చెప్పారు. ఆరు వందల మందికి పైగా చేనేత, హస్త కళాకారులు, సాంస్కృతిక కళాకారులు వస్తున్నారని, 250కు పైగా ప్రదర్శన శాలలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. హ్యాండ్లూమ్స్, హ్యాండిక్రాఫ్ట్స్, చీరలు, షాల్స్, కార్పెట్లు, బెడ్ షీట్ లు, వెదురు, లోహ, గాజు ఉత్పత్తులు, సాంప్రదాయ, ఆర్గానిక్ ఆహార పదార్థాలు, ఆభరణాలు, గ ృహ అలంకరణ వస్తువులు, ఆహార పదార్థాలు వంటి ఉత్పత్తులు ప్రదర్శన, విక్రయం జరుగుతుందన్నారు. ఈ మినీ భారత సమ్మేళనంలో గుంటూరు సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక విశేషాలు తెలియజేసి జిల్లా విశిష్టతను చాటిచెప్పుటకు వేదికగా మలచాలని పిలుపునిచ్చారు. పారిశుధ్య నిర్వహణను గుంటూరు నగర పాలక సంస్థ పర్యవేక్షించాలని అన్నారు. చిన్నారుల క్రీడా వినోదానికి అవసరగు అమ్యూజి మెంట్ పార్క్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ ఏర్పాట్లను, రద్దీ రీత్యా తీసుకోవలసిన చర్యలు పోలీసు శాఖ తీసుకోవాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీ ప్రక్రియ – ఫుడ్ కోర్టులు ఉంటాయని, ఆహార పదార్థాలు తయారీలో ఎటువంటి కలుషితం జరగరాదని, నాణ్యతలో ఎటువంటి లోపాలు ఉండరాదని, దీనిని జిల్లా పౌర సరఫరాల అధికారి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**విమెన్ ఫ్రెండ్లీ, ఎకో ఫ్రెండ్లీ**

దేశం నలుమూలల నుండి స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నందున వారి సురక్షిత, భద్రత మన బాధ్యత అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను గుంటూరు గౌరవం, అభిమానం వారు చూరగోనలని పిలుపునిచ్చారు. స్వయం సహాయక సంఘాలు తయారు చేసే పర్యావరణ హిత సామాగ్రిని వినియోగిస్తూ ప్లాస్టిక్ నిషేధిత జోన్ గా, స్వచ్ఛతకు శ్రీకారం చుట్టే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ సమావేశంలో గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, సెర్ప్ డిప్యూటీ సి.ఇ.ఓ ఎ.కళ్యాణ చక్రవర్తి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి.విజయ లక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్ రెడ్డి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జయలక్ష్మి, పర్యాటక శాఖ అధికారి రమ్య తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తరప్రదేశ్ డిప్యూటీ సిఎం కే.ప్రసాద్ మౌర్యను

# కలిసిన కంబాల శ్రీనివాసరావు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య ప్రత్యేక ఆహ్వానం మేరకు, ప్రముఖ ధార్మిక సేవాకర్త, శ్రీవిశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్నోలోని ఉప ముఖ్యమంత్రి అధికారిక కార్యాలయంలో వారిని మర్యాద పూర్వకంగా కలిశారు అని కంబాల కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆత్మీయ భేటీలో కంబాల శ్రీనివాసరావు ఉప ముఖ్యమంత్రి వారికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. భక్తి పూర్వకంగా శ్రీ పాండురంగ స్వామి వారి విగ్రహాన్ని స్మృతి చిహ్నంగా బహుకరి%శీ%చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు సమాజ హితం కోసం నిర్వహిస్తున్న వివిధ ధార్మిక మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలను, హిందూ ధర్మ పరిరక్షణలో వారు పోషిస్తున్న క్రియాశీలక పాత్రను కేశవ్ ప్రసాద్ మౌర్య ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాసరావు నిరంతర సేవా నిరతిని, సమాజంపై వారికున్న నిబద్ధతను ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రశంసిస్తూ, భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# గుంటూరు.. ఇక 'గొప్ప నగరం'.. ప్రత్యేక గుర్తింపు!

ఏపీ రాజధాని అమరావతి ఉన్న గుంటూరు జిల్లాకు మరో అరుదైన గొప్ప గుర్తింపు లభించనుంది. అంతేకాదు.. త ద్వారా నగరం అభివృద్ధిలో మరింత దూసుకుపోనుంది. ఈ మేరకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా గ్రేటర్ గుంటూరు ఏర్పాటుకు అధికారులు సమాయత్తమయ్యారు. వాస్తవానికి ఇప్పటికే గుంటూరు నగరంలోని తాడికొండ, మంగళగిరి వంటి నియోజకవర్గాలు అమరావతి నగర విస్తీర్ణంలో ఉన్నాయి. దీంతో గుంటూరు ఇతర గ్రామాలతో కలిసి కొత్తగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. తద్వారా నగరంలోని కొంత భాగం అమరావతిలో పోయినా.. మిగిలిప్రాంతాలను కలిపి.. గుంటూరును గ్రేటర్‌గా మార్చడం ద్వారా అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సంకల్పించింది. గ్రేటర్ గుంటూరు ఏర్పాటులో భాగంగా విసిరేసినట్టుగా దూరంగా ఉన్న 18 గ్రామాలను గుంటూరునగర పరిధిలోకి తీసుకువస్తా రు. వీటిలో జొన్నలగడ్డ, తోకవారిపాలెం, గొర్లవారిపాలెం, మల్లవరం, చినపలకలూరు, తురకపాలెం, దాసుపాలెం, చల్లావారి పాలెం, వెంగళాయపాలెం, ఓబులనాయుడుపాలెం, లాల్‌పురం, లాం, పుల్లడిగుంట, తక్కెళ్లపాడు, అగతవరప్పాడు వెనిగండ్ల, కొర్నిపాడు గ్రామాలు ఉన్నాయి. ఇప్పటి వరకు పంచాయతీలుగా ఉన్న వీటిని నగరం పరిధిలోకి తీసుకువస్తారు. తద్వారా కార్పొరేషన్‌లో ఇవి భాగం కానున్నాయి. వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికలకు ముందే ఈ ప్రక్రియ పూర్తిచేయడం ద్వారా గుంటూరును విస్తరించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఏం జరుగుతుంది? ఇలా గుంటూరును ఆనుకుని ఉన్న గ్రామాలను కలుపుకోవడం ద్వారా.. నగరం పరిధి పెరిగి.. జనాభా సంఖ్య కూడా పెరుగుతుం ది. తద్వారా 10 లక్షల మంది నివసించే నగరంగా గుంటూరు గుర్తింపు తెచ్చుకుంటుంది. ఫలితంగా కేంద్రం నుంచి వచ్చే నిధుల తో పాటు పన్నుల రూపంలో కార్పొరేషన్‌కు నిధులు సమకూరుతాయి. మరోవైపు ప్రజలకు మౌలిక సదుపాయాలు.. రహదారు ల కనెక్టివిటీ వంటివి మెరుగవుతాయి. విలీన గ్రామాల మీదుగా అమరావతి రాజధాని రింగ్ రోడ్డు కూడా వెళ్తున్న నేపథ్యంలో ఆయా భూములకు ధరలు పెరగనున్నాయి. అలానే.. జోనళ్లు, కౌన్సిళ్లు ఏర్పడడంతో పనులు సులభం కానున్నాయి. మరోనాలుగు పోలీసు స్టేషన్లను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఇలా.. గుంటూరు రూపు రేఖలు త్వరలోనే మారనున్నాయి.



## ఎడిటర్ వాయిస్

# మోడీ మన్ కీ బాత్‌లో నరసాపురం టాపిక్.. స్పెషల్ ఇదే!

ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మక కార్యక్రమం మన్ కీ బాత్ 129వ ఎపిసోడ్‌లో తాజాగా ప్రసంగించారు. ఈ ఏడాది చివరి మన్ కీ బాత్ అయిన ఈ కార్యక్రమంలో ఈ ఏడాదిలో భారత్ సాధించిన విజయాలను, గర్వించదగిన క్షణాలను గుర్తు చేసుకున్నారు. ఇందులో భాగంగా.. ఆపరేషన్ సిందూర్ నుంచి మహా కుంభమేళా వరకూ అన్ని విషయాలనూ ప్రస్తావిస్తూ.. నరసాపురం టాపిక్ కూడా ఎత్తడం గమనార్హం. అవును... ఈ ఏడాది చివరి మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఈ ఏడాదిలో దేశం సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ఇందులో భాగంగా... ఆపరేషన్ సిందూర్ తో భారత్ ప్రపంచ దేశాలకు తన బలాన్ని చూపించిందని.. దేశ భద్రతపట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని.. ప్రతిపౌరుడికి గర్వకారణంగా మారిందని అన్నారు.

ఇదే సమయంలో... 12 ఏళ్ల తర్వాత పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని సొంతం చేసుకోగా.. మొదటిసారి మహిళల క్రికెట్ జట్టు వన్డే ప్రపంచ కప్ ను గెలుచుకుందని.. మహిళల అంధుల జట్టు టీ20 ప్రపంచ కప్ ను గెలుచుకొని చరిత్ర సృష్టించిందని మోడీ గుర్తు చేసుకున్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన శుభాన్షు శుక్లాను ప్రశంసించారు. ఇదే క్రమంలో... కోట్లాది మంది పాల్గొన్న మహా కుంభమేళాను.. అయోధ్య రామాలయంలో జరిగిన ధ్వజారోహణ కార్యక్రమాన్ని.. ఈ ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన అనేక పథకాలను గుర్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం ప్రస్తావన తెచ్చారు. అందుకు కారణం... ఇక్కడున్న లేస్ క్రాఫ్ట్ కావడం గమనార్హం! ఈ సందర్భంగా... నరసాపురం లేస్ క్రాఫ్ట్ గురించి ప్రస్తావించిన ప్రధాని మోడీ.. ప్రస్తుత మార్కెట్ లో ఆంధ్రప్రదేశ్ లోని నరసాపురం లేస్ క్రాఫ్ట్ చర్చనీయాంశంగా మారిందని అన్నారు. తరతరాల నుంచి మహిళలే ఈ అరుదైన కళను కాపాడుతూ వస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో.. ఏపీ ప్రభుత్వం నాబార్డ్ తో కలిసి ఎంతో ప్రోత్సహిస్తుందని.. ప్రస్తుతం దీని మార్కెట్ వేగంగా విస్తరిస్తోందని తెలిపారు.

మోడీకి లోకేష్ కృతజ్ఞలు!: ఈ ఏడాది చివరి మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేకంగా నరసాపురం లేస్ క్రాఫ్ట్ గురించి మాట్లాడుతూ.. దానికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వడంపై ఏపీ మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఇందులో భాగంగా... ప్రధానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



నరసాపురం లేస్ కళలోని శాశ్వత సౌందర్యాన్ని, దాని వెనుక ఉన్న శ్రమను ప్రధాని గౌరవించడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ లేస్ క్రాఫ్ట్ ద్వారా లక్షకు పైగా మహిళలు జీవనోపాధి పొందుతున్నారని.. నాబార్డ్, స్కిల్ డెవలప్మెంట్ తో దీన్ని మరింత ప్రోత్సహిస్తామని తెలిపారు!

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# చంద్రబాబు... జగన్ షేక్ హ్యాండ్ కోసం..!

తెలుగు నాట రాజకీయాలు ఒకప్పటికీ ఇప్పటికీ చూస్తే ఎంతో మారిపోయాయి. వెనకటి రోజులలో వెంకయ్యనాయుడు ఎస్ జైపాల్ రెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య, చండ్ర రాజేశ్వరరావు, సీహెచ్ విద్యాసాగర రావు ఇలా వివిధ పార్టీలకు చెందిన వారు అంతా విపక్షంలో ఉంటూనే హైలెట్ అయ్యారు. వారి వెంట పెద్దగా ఎమ్మెల్యేలు కూడా ఉండేవారు కాదు, కానీ నాటి సీఎంలు వారి మాటలను వినేవారు, వారికి సభాపతి సమయం ఇచ్చేవారు. వారు కూడా సభలో నిర్మాణాత్మకమైన చర్చ జరిపేవారు ప్రజా సమస్యలను లేవనెత్తేవారు. తమ వాగ్ధాటి చమత్కారం, తమ భాష, ప్రజా సమస్యల పట్ల ఉన్న నిబద్ధత వంటి వాటితో ఒక్కరే అయినా వంద మంది పెట్టు అన్నట్లుగా ఉండేవారు. వారు చట్టసభలలో చేసిన ఉపన్యాసాలు ఈ రోజుకీ ఉన్నాయి. వారు తమ నాయకత్వ పటిమతో ప్రజాపక్షమైన రాజకీయంతో అందరి మనసు గెలుచుకున్నారు.

**రాజకీయ కోణంలోనే :**

అయితే తరువాత కాలంలో రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. ప్రజా సమస్యల కంటే రాజకీయ కోణంలోనే అధికార పక్షాన్ని ఇరుకున పెట్టాలని విపక్షాలు చూడడం అధికార పక్షం కూడా వారికి మైక్ కట్ చేసి సభలో తమ అధికారాన్ని ప్రదర్శించడం



ఇలాంటివి ఎన్నో జరుగుతూ వస్తున్నాయి. ఇలా ఎన్ని జరిగినా ఒక అసెంబ్లీ అంటే ప్రజలందరి సభ. అక్కడికి అన్ని పార్టీల సభ్యులూ వస్తారు. మెజారిటీ ఉన్న వారు ప్రభుత్వాన్ని నడుపుతారు ప్రతిపక్షంలో ఉన్న వారు ప్రజా సమస్యలను సభ దృష్టికి తెస్తూ పరిష్కారానికి పని చేయాల్సి ఉంటుంది. గట్టిగా చెప్పాలీ అంటే అసెంబ్లీ అంటే అధికార ప్రతిపక్షాలు రెండూ ఉండాలి.

**వ్యక్తిగతమైపోతూ :** ఇక సభలో కొన్ని సార్లు చూస్తే దూషణ పర్వం కూడా సాగుతోంది. వ్యక్తిగతంగా కూడా విమర్శలు అధికం అవుతున్నాయి. ఆ పెడ ధోరణుల అల్ల సభల హుందాతనం కూడా తగ్గిపోతోంది అని ప్రజాస్వామ్య ప్రియుల ఆవేదనగా ఉంది. అయితే పరిస్థితి మారాల్సి ఉంది. ఎవరు సభకు వచ్చినా వారిని ప్రజలు ఎన్నుకున్నారు అన్నది మరువరాదు. ప్రతీ ఒక్క ఎమ్మెల్యే వెంటే కనీసంగా రెండు లక్షల మంది ప్ర్జలు ఉన్నారు, వారికి ప్రాతినిధ్యం వహిస్తూ సభకు వస్తున్నారు అన్న మాట. అలాంటి బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న వారు ప్రజల గురించి తమ ప్రాంతం అభివృద్ధి గురించి మాట్లాడితే ఎంతో బాగుంటుంది అన్నది ఉంది.

**కేసీఆర్ వచ్చారు :** ఇక తెలంగాణా అసెంబ్లీకి చూస్తే కేసీఆర్ రాక రాక వచ్చారు. ఆయన ఉన్న ప్రతిపక్ష స్థానం వద్దకు సీఎం రేవంత్ రెడ్డి వెళ్ళి మరీ నమస్కారం పెట్టి షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఈ దృశ్యం టీవీల ముందు చూసిన వారు అందరికీ ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. అధికార ప్రతిపక్షాలు అంటే ప్రత్యర్థులు రాజకీయంగా బయట అసెంబ్లీలో కాదు, ఇంక శత్రువులు అయితే అంతకంటే కాదు. అందువల్ల అందరూ కూర్చుని తమ అనుభవాన్ని రంగరించి ప్రజా సమస్యల సాధనను కృషి చేయాలన్నదే ప్రజల కోరిక. ప్రజాస్వామ్య ప్రియుల కోరిక కూడా.

**జగన్ రావాలి అంటూ :** ఇక కేసీఆర్ రేవంత్ రెడ్డి షేక్ హ్యాండ్ దృశ్యాన్ని టీవీలలో చూసిన వారు ఏపీలో కూడా చంద్రబాబు జగన్ ల మధ్య ఈ తరహా సన్నివేశాన్ని కోరుకుంటున్నారు. జగన్ కూడా అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించాలని సూచిస్తున్నారు. అధికార పక్షం కూడా విపక్షాల మీద వ్యక్తిగత విమర్శలు చేయకుండా వారు లేవనెత్తే దాంట్లో ప్రజా సమస్యల కోణాన్ని మాత్రమే చూస్తూ పరిష్కారానికి పనిచేయాలని అంటున్నారు. గతంలో వారు అవమానించారని వీరు, వీరు అలా చేశారని వారు వ్యవహరిస్తే చట్ట సభల అందం అర్థం రెండూ ఇబ్బందులో పడతాయని అంటున్నారు. సో కొత్త ఏడాది లో అయినా జగన్ అసెంబ్లీకి రావాలని, చంద్రబాబు జగన్ పవన్ లోకేష్ సహా మంత్రులు ఎమ్మెల్యేలు అంతా ప్రజా సమస్యల మీద కూలంకషంగా చర్చించి మంచి పరిష్కారాలు అందించాలని అయిదు కోట్ల మంది ఏపీ ప్రజానీకం అయితే గట్టిగా కోరుకుంటున్నారు.

# అన్నమయ్య జిల్లాలో సంచలన మార్పులు..

**కేబినెట్ భేటీలోనే మంత్రి కన్నీరు మున్నీరు**

ఏపీలో జిల్లాల పునర్విభజన కార్మిక శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కంట నీరు పెట్టించింది. ఆయన సొంత నియోజకవర్గమైన రాయచోటి కేంద్రంగా ఉన్న అన్నమయ్య జిల్లాను ప్రభుత్వం సమూలంగా మార్చేసింది. తాజా మార్పు చేర్పులతో రాయచోటి జిల్లా కేంద్రం అర్హతను కోల్పోయింది. ఈ పరిణామం స్థానిక శాసనసభ్యుడైన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి రాజకీయంగా తీవ్ర ఇబ్బందికరమని అంటున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో షాక్ తిన్న మంత్రి మండిపల్లి మంత్రివర్గ సమావేశంలోనే కన్నీరుపెట్టుకున్నారని ప్రచారం జరుగుతోంది. మంత్రివర్గ సమావేశం తర్వాత కూడా ఆయన కంట నీరు పెట్టుకుంటూ బయటకు రావడాన్ని మీడియా చూపించింది. ఇక ప్రస్తుతం ఉన్న జిల్లాలను పునర్విభజించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రంలో కొత్తగా మరో రెండు జిల్లాలు ఏర్పాటు కాబోతున్నాయి.

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 26 జిల్లాలను 28 చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సోమవారం జరిగిన కేబినెట్ సమావేశంలో జిల్లాల పునర్విభజనపై సుదీర్ఘంగా చర్చించిన మంత్రి మండలి కొత్తగా రెండు జిల్లాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అదేవిధంగా అన్నమయ్య జిల్లాను సమూలంగా మార్చేవేసి మదనపల్లె పట్టణాన్ని జిల్లా కేంద్రం చేయనుంది. అంతేకాకుండా తిరుపతి జిల్లాలోనూ కొన్ని మార్పులు చేసింది. దీంతో కొత్త ఏడాదిలో జిల్లాల స్వరూపంలో సమూల మార్పులు చోటుచేసుకున్నాయని అంటున్నారు. నిజానికి మార్కాపురం, మదనపల్లె, పోలవరం కేంద్రాలుగా కొత్తగా మూడు జిల్లాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తొలుత నిర్ణయించింది. గత నెలలో గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించిన తర్వాత తీసుకున్న తుది నిర్ణయంతో కొత్తగా రెండు జిల్లాల ఏర్పాటు, అన్నమయ్య జిల్లాలో మార్పులు చేయాలని నిర్ణయిస్తూ మంత్రి మండలి తీర్మానం చేసింది.

మార్కాపురం, పోలవరం జిల్లాల ప్రతిపాదనలను యథాతథంగా మంత్రి మండలి ఆమోదించింది. ఇదే సమయంలో కొత్తగా ప్రతిపాదించిన మదనపల్లె జిల్లా విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలోనే ఉన్న మదనపల్లెను జిల్లా కేంద్రం చేయాలని నిర్ణయించినప్పటికీ అన్నమయ్య జిల్లాగానే పిలవాలని ప్రభుత్వం భావించింది. ఇక ఈ జిల్లా పరిధిలో ఉన్న రాజంపేట నియోజకవర్గాన్ని కడప జల్లాలో విలీనం చేయాలని తీర్మానించింది. అదేవిధంగా రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని తిరుపతిలో కలిపేయాలన్న ప్రతిపాదనను ఆమోదించింది. మరోవైపు తిరుపతి జిల్లాలో ఉన్న గూడూరు నియోజకవర్గాన్ని ప్రజల డిమాండు మేరకు నెల్లూరు జిల్లాలో విలీనం చేసింది. ఈ మార్పులతో ప్రజాభిప్రాయానికి పెద్దపీట వేసినట్లు ప్రభుత్వం చెబుతున్నా, అన్నమయ్య జిల్లా కేంద్రం మార్పు అంశమే పెద్ద రాజకీయ దుమారం రేగేలా కనిపిస్తోందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా, రాయచోటి కేంద్రంగా అన్నమయ్య జిల్లా ఏర్పాటు చేశారు. అయితే అప్పట్లోనే మదనపల్లె కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేయాలని లేదా అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లెను మార్చాలని అక్కడి ప్రజలు డిమాండ్ చేశారు.కానీ, అప్పటి ప్రభుత్వ పెద్దలు రాయచోటకే పెద్దపీట వేశారు. దాదాపు నాలుగేళ్ల తర్వాత ప్రభుత్వం జిల్లా కేంద్రం మార్చాలని నిర్ణయించడంతో ప్రజలు ఎలా స్పందిస్తారన్నది ఉత్కంఠ రేపుతోందని అంటున్నారు. ప్రధానంగా స్థానిక శాసనసభ్యుడు, మంత్రి మండిపల్లి రామప్రసాదరెడ్డికి ఈ పరిణామం రాజకీయంగా పెను సవాలు కాబోతోందని వ్యాఖ్యానిస్తున్నారు. జిల్లా కేంద్రం మార్పుపై తన ఆందోళన, ఆవేదనను మంత్రి మండిపల్లి కేబినెట్ సమావేశంలోనే వ్యక్తం చేసినా ఫలితం లేకపోయిందని అంటున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని అధికారులు చెప్పిన సమయంలో మంత్రి కంట తడి పెట్టుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే సాంకేతిక కారణాల వల్ల జిల్లా కేంద్రం మార్చాల్సి వస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనను ఓదార్చినట్లు చెబుతున్నారు. రాయచోట అభివృద్ధికి తనది హామీగా చెప్పిన సీఎం చంద్రబాబు.. ప్రభుత్వ మెడికల్ కాలేజీ మంజూరు చేస్తానని అభయమిచ్చారని అంటున్నారు. అయినప్పటికీ మంత్రి మండిపల్లి ఉద్వేగాన్ని ఆపుకోలేకపోయారని, మంత్రి మండలి సమావేశం నుంచి బయటకు వస్తూ కన్నీరు పెట్టుకున్నారని చెబుతున్నారు. మంత్రి కంట నీరు పెట్టుకున్న దృశ్యాలు టీవీల్లో ప్రసారం కావడమే కాకుండా, సోషల్ మీడియాలోనూ వైరల్ అవుతున్నాయి.

# కడుపులో గ్యాస్ ట్రబుల్ తగ్గించే టెక్నిక్ చెప్పిన ఎక్స్‌పర్ట్

## రోజూ ఐదు నిమిషాలు కేటాయిస్తే చాలు మీ పొట్టలోని భారం అంతా క్లియర్




కడుపులో మంచి, చెడు బ్యాక్టీరియా మధ్య సమతుల్యత చెదిరినప్పుడు గ్యాస్ ఏర్పడుతుంది. గ్యాస్ ట్రబుల్ వచ్చినప్పుడు కడుపులో భారంగా ఉంటుంది. దీంతో తేన్పులు, ఉబ్బరం, ఎసిడిటీ వంటి సమస్యలు వస్తాయి. కొంతమందికి తిన్న తర్వాత ఈ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. అప్పుడు ఏం చేయాలో చాలా మందికి ఓ క్లారిటీ ఉండదు. ఇలాంటి వారి కోసం ప్రముఖ న్యూట్రిషనిస్ట్ లిమా మహాజన్ ఓ టెక్నిక్ షేర్ చేశారు. ఈ రోజుల్లో చాలా మంది గ్యాస్ ట్రబుల్ సమస్యతో బాధపడుతున్నారు. పిల్లలు, పెద్దలు తేడాలేకుండా ప్రతి ఒక్కరు ఈ ప్రాబ్లమ్ ఎదుర్కొంటున్నారు. గ్యాస్ ట్రబుల్, ఉబ్బరం, ఎసిడిటీ సమస్యలు పెద్దగా అనిపించకపోవచ్చు. కానీ, వాటిని అనుభవించేవారికి ఆ ఇబ్బంది తెలుస్తుంది. ఇక, చాలా మంది తిన్న వెంటనే గ్యాస్, ఉబ్బరం వస్తున్నాయని కంప్లైంట్ చేస్తుంటారు. దీనికి ప్రత్యేక కారణం అంటూ ఏం లేదు. తిన్న వెంటనే ఫోన్లు, సోషల్ మీడియాతో గడిపేయడం, లేదంటే నిద్రపోవడం చేస్తుంటారు. ఇక్కడే చాలా జీర్ణ సమస్యలు ప్రారంభమవుతాయి. చాలా మంది భోజనం చేసిన వెంటనే వాకింగ్ చేయడానికి ఆసక్తి చూపరు. దీంతో ఇలాంటి సమస్యలు వస్తున్నాయి. ఇక, కడుపులో గ్యాస్ ట్రబుల్ అనిపించగానే చాలా మంది ఏవేవో పద్ధతులు ట్రై చేస్తుంటారు. కొందరు సోడా, కూల్ డ్రింక్స్ వంటివి తాగుతుంటారు. మరికొందరు ఈనో వంటివి వాడుతుంటారు. అది అప్పటివరకే రిలీఫ్ ఇస్తుంది. అయితే, నెక్స్ డే మళ్లీ మామూలే. అదే గ్యాస్ ట్రబుల్. ఈ సమస్యను సహజంగా వదిలించుకునేందుకు ప్రముఖ న్యూట్రిషనిస్ట్ లిమా మహాజన్ ఓ టెక్నిక్ చెప్పారు. రోజూ ఐదు నిమిషాలు కేటాయిస్తే చాలు గ్యాస్ ట్రబుల్, ఉబ్బరం వంటి సమస్యలు ఉండనే ఉండవు. ఆ పూర్తి వివరాలపై ఓ లుక్కేద్దాం.

**లిమా మహాజన్ చెప్పిన టెక్నిక్ ఏంటి?**

లిమా మహాజన్ రాత్రి భోజనం తర్వాత ఐదు నిమిషాలు కేటాయించమని సలహా ఇచ్చారు. రాత్రి భోజనం తర్వాత కేవలం ఐదు నిమిషాలు వజ్రాసనం చేయడం వల్ల చాలా ప్రయోజనకరంగా ఉంటుందని లిమా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో వీడియో రూపంలో షేర్ చేశారు. యోగాలో వజ్రాసనానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. వజ్రాసనం వేయడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి. మరి, గ్యాస్ ట్రబుల్‌కి చెక్ పెట్టేందుకు వజ్రాసనం ఎలా వేయాలి, అది ఎలా పనిచేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం. భోజనం చేసిన తర్వాత 5 నిమిషాలు వజ్రాసనం చేస్తే ఏమవుతుంది రాత్రి భోజనం తర్వాత కేవలం ఐదు నిమిషాలు వజ్రాసన సాధన చేయడం వల్ల మొదటి రోజు నుంచి గ్యాస్, అసిడిటీ, ఉబ్బరం తగ్గుతాయని న్యూట్రిషనిస్ట్ లిమా మహాజన్ అంటున్నారు. ఇది ఆహారాన్ని బాగా జీర్ణం చేయడానికి, పేగు కదలికలను క్రమబద్ధీకరించడానికి సాయపడుతుందని ఆమె వివరించారు. మీరు ఏం తిన్నా జీర్ణమయ్యేలా చేయడానికి ఈ ఆసనం సాయపడుతుందని లిమా చెప్పారు. ఈ ఆసనం పోషకాల శోషణను కూడా పెంచుతుందని ఆమె తెలిపారు.

# కిలో బరువు తగ్గడానికి ఎన్ని అడుగులు నడవాలో తెలుసా..




జిమ్‌కు వెళ్లకుండానే బరువు తగ్గాలనుకుంటున్నారా.. కేవలం వాకింగ్‌తోనే ఈజీగా బరువు తగ్గొచ్చు. కానీ కొవ్వును ఎలా కరిగించాలి అనేది తెలుసుకోవడం ముఖ్యం. ఫిట్‌నెస్ నిపుణుల ప్రకారం.. 1 కిలో కొవ్వు అంటే 7700 కేలరీలు. దీన్ని కరిగించడానికి ఎన్ని అడుగులు నడవాలి అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. చాలా మంది బరువు తగ్గాలి అంటే జిమ్‌లో గంటల కొద్దీ కష్టపడాలని, చెమటలు చిందేలా భారీ వ్యాయామాలు చేయాలని భావిస్తారు. కానీ సరైన పద్ధతిలో నడిస్తే చాలు.. ఎటువంటి అలసట లేకుండానే ఒంట్లోని కొవ్వును కరిగించవచ్చని ఫిట్‌నెస్ నిపుణులు చెబుతున్నారు. ప్రముఖ ఫిట్‌నెస్ ట్రైనర్ అంజలి సచన్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా 1 కిలో కొవ్వును తగ్గించుకోవడానికి ఎంత దూరం నడవాలో వివరించారు.

1 కిలో కొవ్వు = 7700 కేలరీలు

మనం బరువు తగ్గడం అంటే కేవలం శరీరంలోని నీటి శాతం తగ్గడం కాదు నిల్వ ఉన్న వాస్తవ కొవ్వు కరగాలి. అంజలి సచన్ వివరణ ప్రకారం.. 1 కిలో కొవ్వు సుమారు 7,700 కేలరీలకు సమానం. ఈ కొవ్వు అనేది శరీరంలో శక్తి రూపంలో నిల్వ ఉంటుంది. ఒకసారి ఈ కొవ్వును కరిగించగలిగితే అది మళ్ళీ రాకుండా శాశ్వతంగా మాయమవుతుంది.

నడకతో కేలరీల లెక్క ఇలా..

నడక ద్వారా మనం ఎంత కేలరీలు ఖర్చు చేస్తామనేది ఆసక్తికరంగా ఉంటుంది. ప్రతి 1,000 అడుగులకు దాదాపు 50 నుండి 70 కేలరీలు బర్న్ అవుతాయి. నడిచేటప్పుడు శరీరం కండరాల కదలికలకు, బ్యాలెన్స్ కోసం, హృదయ స్పందనను స్థిరంగా ఉంచడానికి శక్తిని వాడుకుంటుంది.

1 కిలో తగ్గడానికి ఎన్ని అడుగులు వేయాలి?

లెక్కల ప్రకారం చూస్తే.. ఒక కిలో కొవ్వు తగ్గడానికి సగటున 1,28,000 నుండి 1,50,000 అడుగులు నడవాల్సి ఉంటుంది. ఇది వినడానికి పెద్ద సంఖ్యలా అనిపించినా ప్రణాళికాబద్ధంగా చేస్తే చాలా సులభం. ప్రతి రోజూ 10వేల నుంచి 15వేల అడుగులు నడిస్తే 10 నుంచి 12 రోజుల్లోనే ఎటువంటి కఠినమైన వ్యాయామాలు లేకుండానే ఒక కిలో కొవ్వును వదిలించుకోవచ్చు.

నడక వల్ల కలిగే అదనపు ప్రయోజనాలు

తీవ్రమైన వ్యాయామాలతో పోలిస్తే నడక ఎందుకు ఉత్తమమైనదో అంజలి కొన్ని కారణాలను వివరించారు

ఆకలి నియంత్రణ: కఠినమైన వర్కవుట్స్ చేస్తే ఆకలి ఎక్కువగా వేస్తుంది, కానీ నడక వల్ల ఆకలి అదుపులో ఉంటుంది.

హార్మోన్ల సమతుల్యత: ఇది హార్మోన్లపై లేదా మహిళల్లో ఋతు చక్రంపై ప్రతికూల ప్రభావం చూపదు.

మానసిక ప్రశాంతత: నడక అలసటను కలిగించకపోగా, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

స్థిరత్వం: బరువు తగ్గడం అనేది రాత్రికి రాత్రే జరిగే మ్యాజిక్ కాదు, రోజువారీ అలవాట్ల ద్వారా వచ్చే స్థిరమైన ఫలితం.

జిమ్‌కి వెళ్లి భారీ బరువులు ఎత్తలేమని బాధపడేవారికి నడక ఒక అద్భుతమైన వరం. క్రమం తప్పకుండా ప్రతిరోజూ అడుగులు వేస్తూ సరైన ఆహారం తీసుకుంటే ఆరోగ్యకరంగా బరువు తగ్గడం మీ చేతుల్లోనే ఉంది.

విశ్వం వాయిస్
VISWAMVOICE TELUGU DAILY

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

మంగళవారం, 30 డిసెంబర్ 2025
www.viswamvoice.com





# ఏడు శనివారాల వెంకన్న వైభవం విశ్వవ్యాప్తం

**కూటమి పాలనలో వాడపల్లి అభివృద్ధి వేగవంతం**

**సెల్ఫీ పాయింట్‌గా అభివృద్ధి చేసిన స్వాతంత్ర సమరయోధుల స్తూపం, పలు అభివృద్ధి పనుల ప్రారంభం**

**మంచి పాలకమండలి ఏర్పాటుతో భక్తులకు మరిన్ని సేవలు - కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుమల శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ వైభవం విశ్వవ్యాప్తం కాబోతుందని, తిరుమల తరువాత తిరుమలలా అభివ ృద్ధి సాధిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం ఆయన ఎంపీ గంటి హరీష్ మధుర్ తో కల్సి వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు ఎంపీ, ఎమ్మెల్యేలకు వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన ఎంపీ హరీష్ మాధుర్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు,ఏపీ బిల్డింగ్ అడ్వైసరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు,జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్,జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి,రాజోలు ఇంచార్జి గొల్లపల్లి అమూల్య,ఆకుల రామక ృష?, యువనాయకులు బండారు సంజీవ్ తదితర నాయకులతో కల్సి పాల్గొన్నారు.19 మంది పాలకమండలి కార్యవర్గంలో దేవస్థానం పాలకమండలి చైర్మన్ గా ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), సభ్యులుగా చలుమూరి రాంబాబు(ఆచంట),గంగవరపు పద్మావతి(ఒంగోలు), కాసా చాముండేశ్వరి(కేతరాజుపల్లి), కొల్లుబోయిన శ్రీనివాసరావు(పెద్దాపురం), పెండెం కుమారి(ర్యాలి), పెండ్యాల భవాని(పాలకొల్లు),సలాది నాగేశ్వరరావు(పెదపళ్ల), సరళ సరిత(మోడేకుర్రు), ఏపుగంటి విజయ కుమారి(వాడపల్లి), చింతపల్లి సత్యనారాయణ(మోడుకుర్రు), తమ్మన సాయి ప్రసాద్(కొత్తపేట), ఎల్లమల్లి చంద్రకుమారి(కొత్తపేట), కొండపల్లి రామచంద్రరావు(తెలంగాణ),శిష్ట్లా సూర్య కుటుంబరావు(ఆత్రేయపురం),దళపర్తి శ్రీ లక్ష్మి(కృష్ణా జిల్లా పామర్రు),గోసాల అప్పలనరస(పాయకరావుపేట) ఆలయ ఎక్సఆఫీసియో గా వాడపల్లి సుందర శేషవతారం (వాడపల్లి) ప్రత్యేక ఆహ్వానితులుగా మసకపల్లి త్రిమూర్తులు(వానపల్లి) చేత దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన పాలకమం డలికి ఎమ్మెల్యే బండారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకప్పుడు కొత్తపేట నియోజకవర్గానికి మాత్రమే పరిమితమైన వాడపల్లి పాలకవర్గం నియామకం ఈనాడు రెండు తెలుగు రాష్ట్రాలకు విస్తరించింది అంటేనే ఆలయ వైభవం ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చని ఈ సందరరేగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. పాలకవర్గ చైర్మన్ గా ముదునూరి వెంకటరాజును నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఆయన క ృతజ్ఞతలు తెలిపారు. కొత్తపేట నియోజకవర్గానికి చెందిన అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి ప్రాధాన్యం కల్పించాలని కోరిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఒప్పుకుని వానపల్లికి చెందిన మసకపల్లి త్రిమూర్తులును ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించారని, అందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే బండారు అన్నారు. అనంతరం సెల్ఫీ పాయింట్ గా అభివ ృద్ధి చేసిన స్వాతంత్ర సమరయోధుల స్థూపాన్ని ప్రారంభించారు.రూ. 80లక్షలతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఏపీఎస్ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్ ను ప్రారంభించారు. రూ. 20 లక్షలతో నిర్మించిన జలప్రసాదం కౌంటర్ ను ప్రారంభించారు.రూ. 9.25 లక్షలతో నిర్మించిన ప్రసాదం కౌంటర్ ను ప్రారంభించారు. టెంపుల్ టూరిజంలో భాగంగా వాడపల్లి అభివ ృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





**వైకుంఠ ఏకాదశి సర్వాంగ సుందరంగా ముస్తాబైన**

# వాడపల్లి వెంకన్న ఆలయం




**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం మంగళవారం ముక్కోటి ఏకాదశి సందరరేగా సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో స్వామి వారి ఉత్తర ద్వారా దర్శనానికి పటిష్ట ఏర్పాట్లు చేశారు. భక్తులకుమంగళవారం తెల్లవారుజామున 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం సౌకర్యం కల్పించామని, భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని చెప్పారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని రంగు రంగుల పూలు, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. పూలతో చేసిన దేవతామూర్తుల అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.



# సిసి రోడ్డు పనులను పరిశీలించిన చైర్ పర్సన్ రాణి



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట పట్టణం 18వ వార్డులో మున్సిపల్ సాధారణ నిధులు 27లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సి.సి రోడ్డు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగంగా సి.సి రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట వైస్సార్సీపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట అయ్యప్ప, మున్సిపల్ డి.ఈ కె.శ్రీనివాసు, ఏ.ఈ డి.పవన్ తదితరులు పాల్గొన్నారు.

**బ్యాచ్‌లో ఏలూరు రేంజ్‌కి సంబంధించి**

# 80 మంది వరకూ సిఐలు

**ఆంధ్ర, తెలంగాణ పోలీసుల ఆత్మీయ కలయిక**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కడియం నర్సరీల మధ్య ఎంతో ఉత్సాహంగా రాష్ట్రాలు వేరుపడినా కలిసే ప్రయాణం 2009 బ్యాచ్ యాస్ఐలు ఎందరికో ఆదర్శం ఆంధ్రా,తెలంగాణ రాష్ట్రాలు విడిపోయాయి పుష్కరకాలం అవుతుంది. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్ఐలుగా ఉద్యోగం చేపట్టిన వారు మాత్రం కలిసే ప్రయాణం చేస్తున్నారు. ప్రయాణమంటే ఫోన్లో హలో.. అని పలకరించుకోవడం కాదు.ప్రతి ఏటా ఏదొక చోట కలుసుకుంటున్నారు.కష్టసుఖాలు పంచుకుంటున్నారు. ఉద్యోగ నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను చర్చించుకుంటున్నారు. వారిలో ఎవరికైనా కష్టంవస్తే ఆదుకుంటున్నారు.ఇంకా పెద్ద కష్టం వచ్చి కాలం చేస్తే ఆ కుటుంబానికి ఆర్థికంగా ఎంతో అండగా నిలుస్తున్నారు. ఈ పోలీసులు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. వివారాల్లోకి వెళితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో(2009 బ్యాచ్ ఎస్సైలు)1,140 మంది చేరారు.దాదాపుగా వారంత సిఐలుగా పదోన్నతులు కూడా పొందారు.అయితే రాష్ట్రం విడిపోయినా వీరి బంధం చాలా బలంగా కొనసాగుతుంది. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా కలుస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.అందులో భాగంగా తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీల మధ్యన గల ఓ ఫంక్షన్ హాల్‌లో వారంతా కలుసుకుని సందడి చేశారు.బేగంపేట సీఐ.జి శ్రీనివాస్ తోపాటు పలువురు సీఐల ఆధ్వర్యంలో జరిగింది. వారంతా ఒకరి యోగ క్షేమాలు ఒకరు తెలుసుకుంటూ, విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సవాళ్లు పంచుకున్నారు.ఈ సందరరేగా బేగంపేట సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ తామంతా గత 15 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా కలుసుకుంటున్నామని మా బ్యాచ్ లో ఎవరికైన వ ృత్తి,కుటుంబ పరంగా ఎటువంటి ఇబ్బందులు వచ్చినా పరస్పరం సహకరించు కుంటున్నామన్నారు. ఇందుకోసం ఇప్పటివరకు రూ.రెండున్నర కోట్ల వరకు ఆర్థిక సహాయం చేసామన్నారు. రానున్న కాలంలో పోలీసు కుటుంబాల అభ్యున్నతికి మా వంతు సహకారం అందించడానికి నిశ్చయించామని విధులలో మరణించిన తోటి అధికారులకు అండగా ఉంటామన్నారు.అలాగే వాళ్ల బ్యాచ్‌లో మృతి చెందిన పోలీసు స్నేహితుల ఫొటోలను ప్రదర్శించారు. వారికి నివాళులు అర్పించారు.ఇటీవలి హైదరాబాదు ముద్దాయిల కోసం వెళుతూ కారు ప్రమాదంలో మ ృతి చెందిన ఆలమూరు ఎస్సై ఎం.అశోక్ కూడా వీళ్ల బ్యాచ్ కు చెందిన వారే.ఈ బ్యాచ్‌లో ఏలూరు రేంజ్ కి సంబంధించి 80 మంది వరకూ సిఐలు ఉన్నారు. అంటే అధిక శాతం వీరే.ఈ ప్రాంతంలో ఉన్న సిఐలు పరిశీలిస్తే అల్లు వెంకటేశ్వరరావు (కడియం),గణేష్(ధవళేశ్వరం),మురళీ (రాజమహేంద్రవరం వన్ టౌన్), అప్పారావు(3 టౌన్), విజయకుమార్, జేమ్స్ (రాజమహేంద్రవరం సిఐడి),సిహెచ్ విద్యాసాగర్ (రావులపాలెం రూరల్), దొరరాజు(మండపేట రూరల్),సురేష్ (మండపేటటౌన్), భీమారావు(పి.గన్నవరం), నగేష్(రాజోలు),వీరబాబు (అమలాపురం టౌన్) ప్రసాద్(అమలాపురం రూరల్) తదితరులు ఉన్నారు.

# రామచంద్రపురం రెవెన్యూ డివిజన్‌కు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్

**మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు**

**రెండు మండలాలతో రెవిన్యూ డివిజన్.. రాష్ట్ర చరిత్రలో ఇదొక రికార్డు - ఫలించిన మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి**

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ తరలిపోతుందనే వైసీపీ చేసిన విష ప్రచారానికి ఫుల్ స్టాప్ పడింది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేసిన కృషి ఫలించింది. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ రెండు మండలాలతో రామచంద్రపురం, కె.గంగవరం మండలాలుతో పాటు రామచంద్రపురం మున్సిపాలిటీతో కలిపి కొనసాగించేందుకు సోమవారం అమరావతిలో జరిగిన క్యాబినెట్ సమావేశం ఆమోదముద్ర వేసింది. దీంతో వైఎస్ఆర్సిపి ప్రజలను తప్పుదారి పట్టిస్తూ చేస్తున్న మోసపూరిత ప్రచారానికి తెరపడినట్టు అయింది. గత కొంతకాలంగా రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ ఎత్తివేస్తున్నారంటూ నానా హంగామా చేస్తూ వైసిపి నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించిన సంగతి విధితమే. తాజాగా క్యాబినెట్ ఆమోదంతో రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ ప్రజలకు ఊరట లభించింది. రెండు మండలాలు, రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయంతో యధావిధిగా రెవెన్యూ డివిజన్ కార్యాలయం, (ఆర్డీవో), సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం (డీఎస్పీ) కొనసాగుతుందని మంత్రి సుభాష్ తెలిపారు. రెండు మండలాలతో పరిపాలన సౌలభ్యం కూడా మెరుగుపడుతుందని, ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ రెండు మండలాలతో కొనసాగడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం. ఏది ఏమైనప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లకు మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ ప్రజలకు ఇది పెద్ద శుభవార్త అని పేర్కొన్నారు.



# పట్టుబట్టి మాట నిలబెట్టుకున్న వేగుళ్ళ

**తూర్పుగోదావరి జిల్లాలో మండపేట విలీనంపై సర్వత్రా హర్షాతిరేకాలు**

**నియోజకవర్గంలో అంబరాన్నంటిన కూటమి శ్రేణుల సంబరాలు**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** అలుపెరుగని పోరాటంతో మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయించిన ఘనత రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావుకే దక్కుతుందని రాయవరం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ వుండవిల్లి రాంబాబు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అద్యక్షతన సోమవారం జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఇంతవరకూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భాగమైన మండపేట నియోజకవర్గాన్ని, రాజమహేంద్రవరం కేంద్రంగా గల తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేస్తూ, ఆమోదం తెలపడంతో నియోజక వర్గ వ్యాప్తంగా ప్రజలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాల్లో భాగంగా మండల కేంద్రమైన రాయవరంలో గ్రామ అభివ ృద్ధి కమిటీ చైర్మన్ వుండవిల్లి రాంబాబు ఆధ్వర్యంలో కూటమి శ్రేణులంతా కలిసి తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహం వద్దకు చేరుకుని తొలుత పూలమాలలు వేసి నివాళులర్పించి, నినాదాలు చేశారు. అనంతరం బాణాసంచా కాల్చి సందడి వాతావరణం లో రహదారి వెంట ప్రయాణించే ప్రయాణికులు, వ్యాపారులకు మిఠాయిలు పంచిపెడుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా వుండవిల్లి రాంబాబు మాట్లాడుతూ ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకులు వేగుళ్ళ జోగేశ్వరరావు అని కొనియాడారు. అలుపెరుగని పోరాటంతో మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లా లో విలీనం చేయించిన ఘనత వేగుళ్ళ జోగేశ్వరరావుకే దక్కుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాయవరం గ్రామ, మండల, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ఏపీ ప్రభుత్వ సలహాదారుగా**

## డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రముఖ ప్రకృతి వైద్య రంగ నిపుణులు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సలహాదారుగా నియమించింది. ఏపీ ప్రభుత్వానికి ప్రకృతి వైద్య సలహాదారుగా ఆయన బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఈ మేరకు ప్రభుత్వం జీవోను జారీ చేసింది. డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు దశాబ్దాలుగా ప్రకృతి వైద్యం ద్వారా ఎంతో మందికి సేవలు అందించారు. ఉండవల్లి కరకట్టపై ప్రకృతి చికిత్సాలయం పేరుతో ఆసుపత్రి ఏర్పాటు చేశారు. విజయవాడ, నరసాపురంలోనూ ఆరోగ్యాలయం కేంద్రాలున్నాయి. మంతెనతో పాటు పోచంపల్లి శ్రీధర్‌రావు (మాస్ కమ్యూనికేషన్)ను సైతం ప్రభుత్వం సలహాదారుగా నియమించింది. రెండేళ్ల పాటు వీరు తమ పదవుల్లో కొనసాగనున్నారు.

# మండపేటను తూర్పుగోదావరిలో విలీనంతో సంబరాలు

**నల్లమిల్లి వీరెడ్డి నేతృత్వంలో విలీనోత్సవ ర్యాలీలు - మండపేట తూర్పుగోదావరి జిల్లా నినాదాలతో మార్మోగించిన తెలుగు తమ్ముళ్లు**

**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట ప్రజలందరి ఆకాంక్ష అయిన మండపేటను తూర్పు గోదావరి జిల్లాలో విలీనం అది నేడు నెరవేరడంతో ప్రజల్లో ఆనందోత్సవాలు వెల్లి విరిసాయి. జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ సీనియర్ టిడిపి నాయకులు నల్లమిల్లి వీరెడ్డి నేతృత్వంలో సోమవారం విలీనోత్సవ సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తిరుమలలో ఉండడంతో పలువురు ఫోన్‌లో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయానికి కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో చేరుకున్నారు. అక్కడి నుండి ర్యాలీగా వాణీమహల్ కరాచీ సెంటర్‌కు చేరుకొని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కూటమి ప్రభుత్వం న్యాయం చేసిందని పేర్కొన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మండపేట ను రాజమహేంద్రవరం కేంద్రంగా ఉన్న తూర్పు గోదావరి జిల్లాలో విలీనం చేశారని కొనియాడారు. విలీన సాధనలో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పాత్ర అద్భుతమని పేర్కొన్నారు. నిరంతరం విలీనంపై దృష్టి సారించి ఈ ప్రాంత ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. భారీ ఎత్తున బాణా సంచా కాల్చారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లిపూడి గణేష్, ఉంగరాల రాంబాబు, శెట్టి రవి కుమార్, బిజెపి సీనియర్ నాయకులు కోన సత్యనారాయణ, టిడిపి నాయకులు వాదా ప్రసాద్, కొవ్వాడా అప్పన్న బాబు, బొడ్డు రామకృష్ణ, చింతల శ్రీనివాసరావు, పాలచర్ల శిరీష్, కౌన్సిలర్లు, టిడిపి వార్డు ఇన్‌ఛార్జ్‌లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





### ఉపముఖ్యమంత్రి వేతనం

## ఇద్దరికి సద్వినియోగం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తన నెలవారీ గౌరవ వేతనాన్ని తన పిఠాపురం నియోజకవర్గం పేద ప్రజలకు విరాళంగా అందిస్తున్నారు. దేవుని బిడ్డలుగా భావిస్తూ అనాథ పిల్లల చదువులు, సంరక్షణకు ఉపయోగపడేలా నియోజక వర్గంలోని వివిధ గ్రామాల్లోని అర్హులకు అందజేస్తున్నారు. ఈ సంప్రదాయం కొనసాగింపుగా గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలోని తోట రాంబాబు, రాయుడు రాజులకు ఒక్కొక్కరికి రూ. 5000 చొప్పున ఈ నెల గౌరవ వేతనం నుంచి కేటాయించారు. ఉప ముఖ్యమంత్రి తరఫున వారిద్దరి ఇంటికీ జిల్లా జనసేన కార్యదర్శి, క్రియాశీలక వాలంటీర్ జ్యోతుల శ్రీనివాసు, దుర్గాడ గ్రామ జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు జ్యోతుల గంగభవానీ దంపతులు వెళ్ళి ఉప ముఖ్యమంత్రి పంపిన చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రియాశీలక వాలం టీర్లు, గ్రామ కమిటి సభ్యులు, ఎన్నికల బూత్ కమిటీ సభ్యులు, ఇన్చార్జులు, వార్డు కమిటి ఇన్చార్జులు, జనసేన నాయకులు, జనసేన కార్య కర్తలు, జన సైనికులు పాల్గొన్నారు.

## 400 మందికి దుస్తులు పంచిన తలపంటి బుజ్జి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గం శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామంలో పెంతుకోస్తు చర్చిలో ఆదివారం రాత్రి నిర్వహించిన క్రిస్మస్ వేడుకల సందర్భంగా 400 మంది మహిళలకు క్రిస్మస్ కానుకలుగా చీరలను మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు, నెల్లిపూడి జనసేన పార్టీ అధ్యక్షుడు తలపంటి అప్పారావు (బుజ్జి) పంపిణీ చేశారు. ఈ క్రిస్మస్ వేడుకలకు అతిథులుగా హాజరైన జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబీ), తుని ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం, శంఖవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు గాబు సుభాష్ ఈ చీరలను తలపంటి బుజ్జి తరఫున క్రైస్తవ సోదరీమణులకు కానుకలుగా బహుకరించారు. ఈ సందర్భంగా ఈ నేతలకు సంఘ కాపరి జయబాబు నేతృత్వంలో సహవాసులు అందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కీర్తి కుమార్, నెల్లిపూడి జనసేన గ్రామ నాయకులు శివకోటి ప్రసాదు, నొక్కు రవిబాబు, కోటిపల్లి నీలకంఠం, తలపంటి సత్యనారాయణ, తలపంటి వీరబాబు, పిర్ల శ్రీను, నాగల రామ గోవింద, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# అర్జీదారులకు సంతృప్తికరమైన సమాధానం ఇవ్వాలి

### భూ సమస్యల పరిష్కారంపై రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు : జేసీ అపూర్వ భరత్



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** అర్జీదారుల సంతృప్తికరమైన పరిష్కారాలు ఇచ్చేలా అధికారులు పీజీఆర్ఎస్ అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక జిల్లాస్థాయి కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద గ్రీవెన్స్ హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, ట్రైనీ కలెక్టర్ మనీషా, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పీ త్రినాథ్, జీజీహెచ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎన్ శ్రీధర్, డీఎంహెచ్ఓ జె.నరసింహ నాయక్, కాకినాడ డివిజన్ అభివృద్ధి అధికారి పి.వాసుదేవరావు తదితర అధికారుల కాకినాడ జిల్లా చుట్టు పక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డు లలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం 400 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ ప్రజల నుంచి వివిధ సమస్యలపై అందిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. అర్జీదారుల సంతృప్తి స్థాయిని పెంచే దిశగా సంబంధిత శాఖల అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి అర్జీలకు నాణ్యమైన పరిష్కరం చూపాలన్నారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల స్థితిని తెలుసుకోవాడానికి 1100 నెంబరుకి నేరుగా ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి హాజరు కాలేని అర్జిదారులు, తమ యొక్క అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జేసీ అపూర్వ భరత్ తెలిపారు. పెరిగిపోతున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు పిజిఆర్ఎస్ జరుగుతున్న భవనం పై అంతస్తులో ప్రత్యేకమైన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని రెవెన్యూ క్లినిక్ పేరిట ఏర్పాటు చేశారు. దీనికి అధిక సంఖ్యలో అర్జీదారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి రోటరీ గోల్డ్ సేవలు : డాక్టర్ గోపీనాథ్



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో అధిక ప్రాధాన్యతం కల్పించడం జరుగుతోందని క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ అన్నారు గ్రామీణ ప్రాంతంలో ఉన్న పాఠశాలకు చేయూత ఇవ్వాలన్న సంకల్పంతో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు కరప గ్రామంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ బ్యాక్వర్డ్ రెసిడెన్షియల్ పాఠశాలకు సుమారు 30 వేల రూపాయలు విలువచేసే కంప్యూటర్ మరియు ప్రింటర్లను క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ సొంత నిధులతో సమకూర్చగా వాటిని రోటరీ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్వీఎస్ రావు చేతుల మీదుగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కెవి రామకృష్ణారావుకు రోటరీ క్లబ్‌లో అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ తన పాఠశాల అభివృద్ధికి రోటరీ గోల్డెన్ జూబ్లీ సహాయ సహకారాలు అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నప్పటికీ మరింతగా సదుపాయాలను కల్పించే బాధ్యత తమపై ఉందన్నారు వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్యను సుమారు 350కు పెంచేందుకు కృషి చేస్తున్నట్లు రామకృష్ణ తెలిపారు రెండు పుట్ల భోజన సదుపాయాల్లో ప్రభుత్వం నిర్దేశించిన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందజేస్తున్నామని తెలిపారు ప్రస్తుతం టీవీ పాడైపోయిందని కొత్తది అందజేయాల్సిందిగా రామకృష్ణారావు విజ్ఞప్తి చేశారు జిల్లా కలెక్టర్ సహకారంతో విద్యార్థులకు వసతి సదుపాయాలను కల్పిస్తున్నామని ఇటీవల డైనింగ్ హాలు కూడా అందుబాటులోకి వచ్చిందన్నారు పిడిజి డాక్టర్ ఎస్ విఎస్ రావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహణలో డాక్టర్ గోపీనాథ్ తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ అభినందనీయమని కొనియాడారు విద్యాభివృద్ధికి ఇప్పటికే హ్యాపీ స్కూల్స్ పేరిట పిఆర్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అంతేకాకుండా విద్యార్థినులకు అవసరమైన ప్రత్యేక సైకిల్ స్టాండ్ షెడ్ నిర్మాణానికి కూడా డాక్టర్ గోపీనాథ్ ముందుకు రావడం పట్ల ప్రశంసించారు కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సానా కోశాధికారి ఉదయ్ చక్రవర్తి తోపాటు పలువురు పాల్గొన్నారు.

## న్యాయవాదుల క్యాలెండర్ ఆవిష్కరణ

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐఎల్ఏ) చేస్తున్న కృషి అభినందనీయమని కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరు సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఐఎల్ఏ క్యాలెండర్ ఆవిష్కరణ సోమవారం కాకినాడ బార్ అసోసియేషన్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎల్ఏ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టి.పృధ్విరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవిధులందరికీ 10 లక్షలు చొప్పున హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి చెక్కపల్లి చంటి, సీనియర్ న్యాయవాదులు జీవి కృష్ణ ప్రకాష్, ఏమి సిహెచ్ మూర్తి, పి.ప్రసన్న కుమార్, యనమల రామం, కే.వీరభద్రరావు, ఆల్తఫ్ అహ్మద్, ఐఎల్ఏ జిల్లా నాయకులు కోలా శ్రీహరి, జేవి రమణ, మంగ శివ రామకృష్ణ, ప్రవల్లిక, బండి నరేంద్ర, వారా రాజబాబు అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## రూ.3 లక్షల మొబైల్ ఫోన్లు, రూ.60 వేలు చోరీ




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని వినీ మొబైల్స్ దుకాణంలోనికి సోమవారం తెల్లవారు జామున 3.20 గంటలకు ఇద్దరు ఆగంతకులు చొరబడి సుమారు రూ. 3 లక్షల విలువ చేసే 13 మొబైల్ ఫోన్లు, రూ. 60,000 నగదును దొంగిలించారు. ఈ మొబైల్స్ దుకాణం యజమాని టి.రాజేష్ కుమార్‌కు పక్కనే ఉన్న మరో దుకాణం యజమాని పోసిన వెంకటరమణ ఉదయం 6 గంటలకు ఫోన్ చేసి చెప్పడంతో రాజేష్ వచ్చి చూసుకుని దొంగతనం జరిగినట్లు ఆయన గుర్తించారు. దుకాణం ఇనుప తలుపులను ఇద్దరు ఆగంతక దొంగలు పగులగొట్టి చోరీ చేసినట్టు దుకాణానికి ఉన్న సిసి కెమెరాల్లో నమోదైంది. దుకాణం యజమాని టి.రాజేష్ కుమార్ అన్నవరం పోలీసు స్టేషన్ ఎస్.ఐ. జి.శ్రీహరిబాబుకు ఫిర్యాదు చేశాడు. ఆయన తన సిబ్బందితో కలిసి వచ్చి క్షణ?ంగా దుకాణాన్ని పరిశీలించారు. ఆపై క్లూస్ టీంను తెప్పించి దుకాణాన్ని సమూలంగా పరిశీలన చేయించారు.

# కుళాయి చెరువు పార్క్ వద్ద మొక్కల ప్రదర్శన

**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక గాడ్స్ క్రియేషన్స్ గిఫ్టింగ్ ప్లాంట్స్ ఆధ్వర్యంలో డిసెంబర్ 31 మరియు జనవరి 1 రోజులపాటు స్థానిక వివేకానంద పార్క్(కొళాయి చెరువు)గేటు దగ్గర ప్రత్యేక మొక్కల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సంస్థ వ్యవస్థాపకురాలు మైలవరపు సుమన సత్యనారాయణ తెలిపారు. కొత్త సంవత్సరంలోకి అడుగుపెడు తున్న సందర్భంగా పచ్చదనాన్ని వ్యాప్తి చేసి మరియు స్థిరత్వాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యాన్ని అందరూ కొనసాగించడానికి సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సంవత్సరం మన అందరం కలిసి కొత్త మార్పుకు శ్రీకారం చూద్దామని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఒక మొక్కను బహుమతిగా అందజేసి శుభాకాంక్షలు తెలుపుతూ పర్యావరణాన్ని సంరక్షిద్దామని ఆమె కోరారు. వివేకానంద పార్క్ పక్కన ఉన్న మా మొక్కల స్టాల్ని అందరూ సందర్శించాల్సిందిగా ఆమె ఆహ్వానించారు. మరింత పచ్చని రేపటిని పెంచడం ద్వారా ప్రోత్సహిద్దామని మేము చేస్తున్న గ్రీన్ క్యాంపెయిన్‌కు మద్దతు ఇవ్వాల్సిందిగా ఆమె కోరారు. అందరి సహకారంతో పర్యావరణ పరిరక్షణ ఉద్యమాన్ని కొత్త సంవత్సరం లోనూ కొనసాగిద్దామని దాని ద్వారా సమాజానికి మేలు చేసే విధంగా మన కార్యక్రమాలను రూపొందించుకుందామని సుమన సత్యనారాయణ ఆహ్వానించారు.



2018వ సంవత్సరములో ఈ సంస్థను స్థాపించడం జరిగిందని అనాటి నుండి కట్ ఫ్లవర్ బొకేల సంస్కృతికి స్వస్తి పలికి వాటి స్థానంలో సజీవమైన మొక్కలను బహుమతిగా అందించే వినూత్న ఒరవడికి శ్రీకారం చుట్టి ప్రోత్సహించడం జరిగిందని సుమన సత్యనారాయణ గుర్తు చేశారు .తమ సంస్థ ప్రధాన ఆశయం పర్యావరణ పరిరక్షణ, మొక్కల ద్వారా ప్రాణవాయువును పెంచడం, శాశ్వత జ్ఞాపకం వాడిపోయే పూల కంటే ఎదుగుతూ ఉండే మొక్కల బహుమతి ఇచ్చిన వారి ప్రేమ ఎప్పటికీ గుర్తుండిపోయేలా ఉంటాయని ఆమె విశ్లేషించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి ఇండోర్ మరియు అవుట్డోర్ మొక్కల ద్వారా మన ఇంటి వాతావరణన్ని అహ్లాదకరంగా మార్చడం వంటి వినూత్న ఆలోచనలను అమలు చేయడమే తమ లక్ష్యమని, ఆరోగ్యకర సమాజ ఆవిరాహేనికి తమ వంతు సేవ చేస్తున్నామని అందరూ ప్రోత్సహించడం ద్వారా కాలుష్య రహిత నగర వాతావరణ కేంద్రంగా కాకినాడను తీర్చిదిద్దేందుకు అవకాశం ఏర్పడుతుందన్న అభిప్రాయాన్ని సుమన సత్యనారాయణ వ్యక్తం చేశారు. ఇతర వివరాలకు 94402 76788లో సంప్రదించ వచ్చని ఆమె కోరారు.

## కొవ్వూరులో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సెక్టార్ మీటింగ్



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం తూరంగి రవీంద్ర నగర్ అంగన్వాడి స్కూల్ నందు కొవ్వూరు సెక్టార్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ వై.లక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు, అంగన్వాడి ఆయాలతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ తూరంగి, కొవ్వూరు గ్రామాలలో ఉన్న అంగన్వాడి స్కూల్స్ నూరు శాతం అటెండెన్స్, గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేసే సామాన్లలో ఏదైనా నాణ్యత లోపం ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ నందు ఏదైనా లోపాలు ఉన్నట్లయితే మాకు తెలియజేస్తే చిన్న సమస్యలు అయితే కూటమి నాయకులు పరిష్కరిస్తామని బిల్డింగ్ , మరమ్మతులు మరియు ప్రహరీ గోడల నిర్మాణాలను స్థానిక ఎమ్మెల్యే ద ష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి క ృషి చేస్తామని జనసేన మాజీ ఎంపిటిసి పితాని వెంకట రాము తెలియజేశారు. రాబోయే కొత్త సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు పితాని తేజ మరియు స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరి రాజా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సింహాచలం, జనసేన నాయకులు మండల వైస్ ప్రెసిడెంట్ అద్దంకి వీరబాబు, ఆకులమని, శేఖర్, గంగా, రాజా, రామ్ లక్ష్మణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### అక్షయ పాత్ర ఫౌండేషన్ మార్నింగ్ న్యూట్రిషన్ ప్రోగ్రాం

## ప్రారంభించిన జిల్లా జాయింట్ కలెక్టర్



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ పట్టణ ప్రాంతంలో అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పిస్తున్న 71 మున్సిపల్ పాఠశాలలో చదువుతున్న సుమారుగా 16వేల మంది విద్యార్థులకు ఉదయం పూట పోషకాలతో కూడిన అల్పాహారాన్ని అందించే కార్యక్రమాన్ని సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పాఠశాల విద్యార్థులకు అందించి లాంచనంగా ప్రారంభించారు. అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా కాకినాడ పట్టణం మున్సిపల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉదయం పూట నాణ్యమైన, పోషకాలతో కూడిన అల్పాహారం అందించడం అభినందనీయమని జేసీ అపూర్వ భరత్ అన్నారు. రోజు ఉదయాన్నే పిల్లల ఆకలిని తీర్చడంతో పాటు తరగతులు ప్రారంభమయ్యే ముందు పోషకాహారాన్ని భుజించడం విద్యార్థులకు ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేశ్, అక్షయపాత్ర ఫౌండేషన్ సభ్యులు వైకుంటేశ్వర దాస తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ పీజీఆర్ఎస్‌కు 22 ఫిర్యాదులు

### ఫిర్యాదుల స్వీకరణ, సత్వర పరిష్కారానికి ఎస్పీ ఆదేశాలు



**కాకినాడక్రైమ్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, మొత్తం 22 ఫిర్యాదులను స్వీకరించారు.వాటిలో భూ తగాదాలు-7, కుటుంబ కలహాలు-3, ఇతర విభాగాలకు చెందినవి-12గా గుర్తించబడ్డాయి. ఈ సందర్భంగా ఎస్పీ జి.బిందు మాధవ్, ఐపీఎస్ సంబంధిత అధికారులను ఆదేశిస్తూ, ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలని. చేపట్టిన చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలి, అని సూచించారు. ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ "ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యం. ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో కాకినాడ జిల్లా పోలీసులు పూర్తి కట్టుబాటుతో పని చేస్తున్నారని తెలిపారు

### జెఎన్టీయూకేలో

## విద్యతో ఉన్నత విలువలు

### సామాజిక పరివర్తన కార్యక్రమం : బ్రహ్మశ్రీ చాగంటి




**కాకినాడ సిటీ: విశ్వం వాయిస్ న్యూస్ :** జెఎన్టియుకె ప్రాంగణంలో ది. 29.12.2025 సోమవారం ఆలుమ్ని ఆడిటోరియంలో "విద్యతో ఉన్నత విలువలు- సామాజిక పరివర్తన" అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ స్టూడెంట్స్ ఎథిక్స్ & వాల్యూస్ సలహాదారుగా సేవలందిస్తున్న బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు విశిష్ట అతిథిగా పాల్గొని విద్యార్థులు, అధ్యాపకులకు స్ఫూర్తిదాయక సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపకులపతి ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె ప్రసాద్ విచ్చేశారు. ఈ కార్యక్రమానికి యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.మోహన్‌రావు అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ, విద్య అనేది కేవలం ఉద్యోగాలు లేదా డిగ్రీలకే పరిమితం కాకుండా, వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, కర్తవ్యబోధ మరియు సమాజం పట్ల బాధ్యతను పెంపొందించే శక్తిగా ఉండాలని పేర్కొన్నారు. యువత జ్ఞానంతో పాటు ధర్మబద్ధమైన ఆలోచన, సత్యనిష', మానవీయతను అలవరుచుకుంటేనే సమాజంలో నిజమైన మరియు స్థిరమైన మార్పు సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.ఉపకులపతి ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కే. ప్రసాద్ గారు మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం విద్యార్థుల్లో నైతికత, క్రమశిక్షణ మరియు మానవ విలువలు పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తోందని, ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు బుద్ధిచెప్పిన తీరుమార్చుకోకపోతే ఎలా..

**పిల్లలచేత కత్తులు పట్టిస్తారా .. మరి పిల్లలతో కూడా పట్టిస్తారా - నగరంలో పారదర్శకంగా పనులు**

**రూ. 7కోట్లు సీఎస్సార్ నిధులు తెచ్చి ఖర్చు చేస్తున్నాం - సీఎం రిలీఫ్ ఫండ్ కింద 341 మందికి రూ.3.28 కోట్ల సాయం**

**చట్టాన్ని ఉల్లగిస్తే చూస్తూ ఊరుకోను - మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల జగన్ పుట్టినరోజు వేడుకల్లో జరిగిన పైశాచికత్వం చూసి షాక్ అయ్యానని, రాజకీయాలంటే ఏంటో తెలియని చిన్న పిల్లల చేత కత్తులు పట్టించి, నడిరోడ్డుపై మేకపోతులను బలిస్తూ, రక్తం చల్లుతూ 'రప్పా రప్పా' అంటూ తిరగడం ఏంటని ఎమ్మెల్యే శ్రీనివాస్ ప్రశ్నించారు. ఇది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. వారి ఇంట్లో పిల్లల చేత కూడా ఇలాగె కత్తులు పట్టిస్తారా అని ఆయన ప్రశ్నించారు. స్థానిక ఆర్యా పురం టింబర్ మర్చంట్ అసోసియే షన్ హాల్లో సోమవారం ఉదయం ఎమ్మెల్యే వాసు మీడియా సమావేశం లో మాట్లాడుతూ జగన్ తన పిల్లలను లండన్ ఇతర దేశాల్లో చదివి స్తున్నారని, వారి పిల్లలు బాగుం డాలి, మిగిలిన వారి పిల్లలు కేసుల్లో ఇరుక్కుని జైళ్ల చుట్టూ తిరగాలనే రీతిలో జగన్ వ్యవహారం ఉందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 18నెలల్లో పారదర్శకంగా పాలన అందిస్తూ, ప్రజలు కోరుకున్న విధంగా ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తున్నామని రాజమహేంద్ర వరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీని వాస్ చెప్పారు. గత వైసిపి హయాం లో అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రజల సమస్యలను ఏమాత్రం పట్టించుకో లేదని ఆయన విమర్శించారు. గడిచిన 18నెలల్లో ఇప్పటివరకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 341 మందికి



రూ.3.28 కోట్ల సాయం అందిం చామని, రాజమండ్రి చరిత్రలోనే ఇది ఒక రికార్డు అని అన్నారు. ఇది మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి పారదర్శకతకు నిదర్శన మన్నారు. గతంలో సీఎం ఆర్ ఎఫ్ చెక్కు కోసం ఏళ్ల తరబడి ఆఫీసుల చుట్టూ తిరగా ల్సిన పరిస్థితి ఉండేది. కానీ ఈ రోజు అలాంటిదేమీ లేదన్నారు. గత వైసిపి హయాంలో ఒక్కటంటే ఒక్క చెక్కు ఇచ్చిన దాఖ లాలు లేవని ఆయన విమర్శిం చారు. ఈ రోజు మరో 49 చెక్కులు, 5 ఎల్ఓసిల ద్వారా రూ.34.70 లక్షల సాయాన్ని అందించామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఇంకా 74 దరఖాస్తులకు రూ3.12 కోట్లు పెండింగ్లో ఉన్నాయని ఆయన అన్నారు. వారికి కూడా త్వరలో సాయం అందేలా చూస్తానని పేద కుటుం బాలకు భరోసా ఇస్తున్నట్లు ప్రకటిం చారు. ఇక కూటమి అధికారంలోకి వచ్చాక ఒక్క సిటీలోనే మొత్తం రూ.7కోట్ల 39 లక్షల సిస్సార్ నిధులతో రాజమండ్రి రూపురేఖలు మారుస్తున్నామని ఆయన చెప్పారు. గత ఐదేళ్లలో పేపర్ మిల్, ఓఎన్జిసి గైల్ వంటి సంస్థలు న్నాయి కదా మరి సిఎస్సార్ నిధులు ఎక్కడికి దారిమళ్లించారు, ఎవరి జేబుల్లోకి వెళ్లాయని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సీఎంఆర్ఎఫ్ విష యంలో పేర్ని నాని చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఘాటుగా స్పందించారు. వివరాలు తెలుసుకుని మాట్లాడాలని సమాధానం ఇచ్చారు. తాము తెచ్చిన ప్రతి రూపాయికి లెక్క ఉందని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఎవరైనా వెళ్లి వెరిఫై చేసుకోవచ్చ న్నారు. అలాగే హైదరాబాద్లోని నా మిత్రుల సహకారంతో కూడా అభివృద్ధి పనులు తీసుకువస్తున్నా నని ఆయన చెప్పారు. అనంతరం అర్హులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందచేశారు. కొత్త సంవత్సరం రాబోతోందని, వేడుకలు సంతోషంగా జరుపుకోవచ్చు గానీ, నిబంధనలు పాటించాలని ఎమ్మెల్యే వాసు సూచిం చారు. 31రాత్రి నగరంలో కట్టుదిట్ట మైన భద్రత ఉంటుందని, నిబం ధనలు ఉల్లంఘిస్తే చర్యలు చాలా తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చ రించారు. మీ తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు, వారిని బాధపెట్టకండి, నిబంధనలు పాటించండి అని ఎమ్మెల్యే వాసు సూచించారు. మీడియా సమావేశంలో కూటమి నాయకులు మజ్జి రాంబాబు, కాశీ నవీన్ కుమార్, వై శ్రీను, వర్రే శ్రీనివాసరావు, రెడ్డి మణేశ్వరరావు, నక్కా చిట్టిబాబు, ఉప్పులూరి జానకి రామయ్య, బుడ్డిగ రవి, కంటిపూడి శ్రీనివాస్, కంటిపూడి రాజేంద్రప్రసాద్, నందివాడ దినేష్, తంగెళ్ల బాబీ, కొయ్యల రమణ, జవ్వాది మురళి, మొకమాటి సత్యనారాయణ, కేలం శ్రీనివాస్, మళ్ల వెంకట రాజు, దాస్యం ప్రసాద్, దుత్తరపు గంగాధర్, చాపల చిన్న రాజు, ద్వారా పార్వతి సుందరి, కోసూరి చండిప్రియ, కప్పల వెలుగు కుమారి, జవ్వాది విజయలక్ష్మి, రుంకాని విజయ్, సలాది ఆనంద్, చొప్పర్ల భద్రరావు, అస్లాం, భాషా లిమ్రు, అక్కిరెడ్డి ప్రసాద్, బొర్రా చిన్ని, కానేటి ప్రభుదాస్, కానేటి కృపామణి తది తరులు పాల్గొన్నారు.

# పార్టీలో సాంకేతికతను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి : బొడ్డు

## సుపరిపాలనలో తొలి అడుగులో కష్టించిన వారికి సత్కారం



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఇటీవల అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళుతుందని దీనిని ప్రతి కార్యకర్త అందిపుచ్చు కోవాలని రాజమహేంద్రవరం రుడా చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. సోమవారం బూరుగుపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజానగరం నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేసిన కార్యకర్తలను బొడ్డు చేతుల మీదుగా ఘనంగా సత్కరిస్తూ ప్రశంస పత్రం అందజేశారు. నియోజకవర్గంలో సుమారు 18 మంది కార్యకర్తల విశిష్ట సేవలకు బొడ్డు చేతుల మీదుగా సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్క ృతంగా తీసుకు వెళ్ళడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ యాప్ను విరివిగా ఉపయోగించి, అధినేతల దృష్టిలో స్థానం సంపాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కంటే నాగ



కేశవరావు, గంగిశెట్టి చంటిబాబు, అడపా వీరబాబు, రొంగల శ్రీను, దూది కాంతారావు, మార్ని రాము, మార్ని బుజ్జి, సూదిన గంగాధర్, నూనె వెంకన్న, కొయ్యే సామ్యూల్, తనకాల రామలింగేశ్వర రావు, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డును అభినందించిన గోరంట్ల

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరిని ఇటీవల తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమించిన విషయం పాఠకులకు విధితమే. సోమవారం బొడ్డు వెంకటరమణ చౌదరి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరిని రాజమహేంద్రవరం తన స్వగ ృహంలో మర్యాదపూర్వకంగా కలిసి క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందరర్భంగా గోరంట్ల, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడుగా బొడ్డు ఎంపిక కావడం పట్ల అభినందనలు తెలియజేస్తూ, శాలువాతో ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీని జిల్లాలో అగ్రగామిగా నిలపడానికి, తెలుగుదేశం పార్టీ శ్రేణులతో మమేకమై శ్రమించాలన్నారు.



# అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాల పంపిణీ

**ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు చేపడుతున్న నేపథ్యంలో, సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన పిజి ఆర్ ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్) కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల, వృద్ధుల మరియు ట్రాన్స్‌జెండర్స్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందరంగా కలెక్టర్ కీర్తి చేకూరి లబ్ధిదారులతో మాట్లాడి, దివ్యాంగుల స్వావలంబన, జీవనోపాధి మెరుగుదలే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అవసరమైన ప్రతి అర్హుడైన దివ్యాంగునికి జీవనానికి తోడ్పడే ఉపకరణాలను ప్రభుత్వం అందజేస్తోందని, వీటిని సమర్థవంతంగా వినియోగించుకొని జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు రూ.1 లక్షల విలువైన కృత్రిమ అవయవాలు, వినికిడి పరికరాలు, చక్రాల కుర్చీలును కలెక్టర్ కీర్తి చేకూరి మరియు జిల్లా సంయుక్త కలెక్టర్లు లబ్ధిదారులకు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.వై. శ్రీనివాసు, సహాయ సంచాలకులు – విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ పాల్గొని, ఉపకరణాల పంపిణీ వివరాలను తెలియజేశారు. అలాగే జిల్లా పునరావాస కేంద్రం, రాజమహేంద్రవరంకు చెందిన సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఉపకరణాలు పంపిణీ చేసిన వాటి వివరాలు:**

8 మందికి కృత్రిమ అవయవాలు అందుకున్న వారిలో జి. హరి బాబు, సుంకర రమాదేవి, తుమ్మపాల శ్రీనివాసరావు, కుండల బుచ్చిబాబు, బొట్టా పేర్రాజు, మరకుర్తి వీర వెంకట రమణ, అబోతుల గౌరేశ్వరరావు, చిక్కాల శివరామకృష్ణ, 10 వినికిడి పరికరాలు అందుకున్న వారిలో గొల్లపల్లి అన్నవరం, శ్రీకొల్లపు నాగేశ్వరరావు, రాజా గంగారత్నం, గుడ్ల శ్రీరామమూర్తి, కల్లూరి నాగమణి , కొరపాటి పార్వతి, నిమ్మల రాజులమ్మ, తుమ్మల నూకరాజు, ఆది నూకరాజు, తాతోలు రత్నపాప అందుకున్నారు. రెండు చక్రాల కుర్చీలు అందుకున్న వారిలో దొంగ అప్పారావు, చిలక అప్పారావులు ఉన్నారు.

**సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన**

# బత్తుల వెంకటలక్ష్మి



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో పలువురికి స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ఉండేశ్వరపురం గ్రామానికి చెందిన పేట స్వాతికి 76,835/- రూ, నేరుగోండుల వీరరాఘవులు 35,000/- రూ,బొబ్బిల్లంక గ్రామానికి చెందిన పెంటా నాగరత్నంకి 35,162/- రూ, కాకరపర్తి చంద్రావతికి 30,000/- రూ, కొండమేధ దుర్గ భవానికి 35,000/- రూ, ఇనుగంటి వారిపేట గ్రామానికి చెందిన కొప్పుల పోసిబాబుకి 42,800/- రూ,కుప్పల పెదకాపుకి 25,166/- రూ,రామచంద్రపురం గ్రామానికి చెందిన పెండ్యాల పావని దుర్గకి 49,258/-రూ,వంగలపూడి గ్రామానికి చెందిన అల్లం జయమణికి 1,50,000/- రూ,ముప్పిడి సురేష్ కి 73,776/- రూ,సీతానగరం గ్రామానికి చెందిన కోరుమిల్లి శ్రీనుకి 32,000/- రూ,చిన్నకొండెపూడి గ్రామానికి చెందిన చిపిడి సుధాకర్‌కి 1,01,958/- రూ,కూనవరం గ్రామానికి చెందిన మెల్లం లోకేష్‌కి 70,300/- రూ, పోటీ రాజేశ్వరికి 52,848/- రూ, మెండ్రు వీరబాబుకి 19,850/-రూపాయల సియం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రాల చలాం,సీతానగరం గ్రామ సొసైటీ చైర్ పర్సన్ మట్ట వెంకటేశ్వరరావు,జనసేన పార్టీ మండల కన్వీనర్ కారిచర్ల విజయశంకర్ పలువురు తెలుగుదేశం, బిజెపి జనసేనా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో ఘనంగా పీఎంపీ డే వేడుక



**జగ్గంపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** పీఎంపీలు పేదలకు ప్రాథమిక వైద్య సేవలతో మర వలేని సహాయం అందిస్తున్నారని, వీరి సేవలను మరింత విస్తృతం చేయా లంటే అధునాతన వైద్య విధానాలపై అవగాహన ముఖ్యమని రాష్ట్ర అధ్య క్షులు తోరాటి ప్రభాకరరావు అన్నారు. సోమవారం కమ్యూనిటీ పారామెడిక్స్ & ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) కాకినాడ జిల్లా జగ్గంపేట, గండేపల్లి మండలాల ఆధ్వర్యంలో పీఎంపీ అరవై మూడవ ఆవిర్భావ దినోత్సవం జగ్గంపేట షాదీఖానా హాల్ నందు మండల అధ్యక్షులు షేక్ నూరుద్దీన్ బాషా అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన జాతీయ ఉపాధ్యక్షులు,రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య సంరక్షణలో సొంత బంధువుల కన్నా ఎక్కువగా సహకారాన్ని అందించేది పీఎంపీలనని, పీఎంపీలు ఈ ఏడాది అంతా గ్రామాల్లోని ప్రజలకు అవయవదానం పై అవగాహన కల్పించాలని సూచించారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ళ రాంబాబు హాజరై మాట్లాడుతూ పీఎంపీలు గ్రామాల్లో ఎనలేని సేవలం దిస్తున్నారని ప్రజలతో సత్సంబంధాలు ఉన్న పీఎంపీలకు ఎప్పుడూ గౌరవం గుర్తింపు ఉంటుందని అన్నారు.రాష్ట్ర మీడియా కన్వీనర్,తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి పీఎంపీ రెడ్ క్రాస్ వారి ఫస్ట్ ఎయిడ్ శిక్షణ ను, బేసిక్ లైఫ్ సపోర్ట్ పై తప్పనిసరిగా పొంది ఉండాలని సూచించారు.కాకినాడ జిల్లా కార్యదర్శి ఎమ్డీ తానీషా మాట్లాడుతూ జగ్గంపేట మండలం లో గత ఏడాది మంచి కార్యక్రమాలు నిర్వహించినందుకు అభినందిస్తూ ఈ ఏడాది కూడా అంతకు మించి కార్యక్రమాలు చేయాలని కోరారు.ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకులు స్వర్గీయ ఆర్కే భరద్వాజ చిత్రపటానికి రాష్ట్ర, జిల్లా నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు లో రాజమండ్రికి చెందిన శ్రీకర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ రోహిత్ కుమార్ కీళ్ళ వ్యాధుల గురించి, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీ ల గురించి వివరించారు.న్యూరో సర్జన్ డాక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్ విషయంలో పీఎంపీలు చేయు ప్రాథమిక వైద్యం గురించి, వెన్నుపూసకు సంబంధించిన రుగ్మతలను వివరించారు. డాక్టర్ ఎన్జే పృద్వీకృష్ణ మాట్లాడుతూ పల్లెల్లో ఎవరికి ఏ అనారోగ్యం వచ్చిన ముందుగా కలసేది పీఎంపీలనేనని అన్నారు. కాలానుగుణంగా వచ్చే జ్వరాల పట్ల అవగాహన కల్పించారు.హాజరైన వైద్య నిపుణుల చేతుల మీదుగా అవయవదాన అవగాహన పోస్టర్ ను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట కార్యదర్శి జగతా బాబ్జీ, గౌరవ అధ్యక్షులు టీఎన్ మూర్తి, కోశాధికారి ఏ రమణ, మారుతి జగన్నాధం, వీవీఎస్ మూర్తి, రాఘవ, కుమార్, శాంత కుమార్, రామమూర్తి, సుబ్బారావు లతో పాటు మండలాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వృద్ధులకు రగ్గులు వితరణ చేసారు. సభ్యులు వైద్యులను ఘనంగా సత్కరించటం జరిగింది.

# స్వర్ణాంధ్ర డైరీ ఆవిష్కరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వృద్ధులు నిరాశ్రయులు, మహిళల కోసం 28 సంవత్సరాలుగా విశేష సేవలు అందిస్తున్న స్వర్ణాంధ్ర సేవా సంస్థ 2026 వార్షిక డైరీని జిల్లా వృద్ధులు దివ్యాంగుల శాఖ అదనపు సంచాలకులు ఏ.వై.శ్రీనివాస్, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ సంతోష్, రోటరీ క్లబ్ పూర్వపు అధ్యక్షులు సి.పి.రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక లాలాచెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో డైరీ ఆవిష్కరణ జరిగింది. ముఖ్యఅతిథి ఏ.వై శ్రీనివాస్ మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ నిధులు లేకుండా 28 సంవత్సరాలుగా వృద్ధాశ్రమంతో పాటు మహిళల ఉపాధి కోసం వివిధ శిక్షణ లతోపాటు పలు ప్రజోపకార సేవా కార్యక్రమాలు చేస్తూ అన్నార్తుల ఆకలి తీరుస్తున్న స్వర్ణాంధ్ర ఆదర్శనీయమని సేవలందిస్తుందని అన్నారు. 28వ వార్షికోత్సవ డైరీని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. నగరంలో నిరాశ్రయులు, వృద్ధులు, ఒంటరి జీవులు కోసం ఉచిత అన్నదాన సేవలతో పాటు ఉచితంగా వసతి కల్పిస్తూ సమాజాభివృద్ధికి రాంబాబు కృషి చేస్తున్నారని మరో అతిథి ఇండియన్ బ్యాంక్ లాలాచెరువు బ్రాంచ్ మేనేజర్ కే.సంతోష్ ప్రశంసించారు. మహిళల సాధికారత కొరకు ఉచితంగా వృత్తి నైపుణ్యం గల కుట్టు శిక్షణ మగ్గం బ్యూటిషన్ కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ అందిస్తూ మహిళా అభివృద్ధికి విశేష కృషి చేస్తుండడం ప్రశంసనీయమన్నారు. స్వర్ణాంధ్ర మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగా సాగాలని ప్రత్యేక అతిథి సి.పి రెడ్డి ఆకాంక్షించారు.స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సేవా సంస్థ అవసరార్థుల కోసం అన్నర్తుల కోసం మరింత అంకిత భావంతో పనిచేస్తామని చెప్పారు దాతలకు స్వర్ణాంధ్ర సభ్యులకు నగర పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వృద్ధులు వికలాంగుల శాఖ సూపర్డెంట్ కే రాజు, స్వర్ణాంధ్ర సిబ్బంది ఎద్దు హరికృష్ణ ,మీరాస్వామి, దివ్య, సింధు, మీరా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన్ మంత్రి ఉజ్జ్వల యోజన సద్వినియోగం చేసుకోండి



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** పేద ప్రజల కోసం ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన ప్రధాన్ మంత్రి ఉజ్జ్వల యోజన సద్విని యోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు సూచించారు. రాజమహేంద్రవరం రూరల్ 1వ మండలంలో కాతేరు గ్రామంలో మల్లయ్య పేట శ్రీలక్ష్మి హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ అధినేత కొల్లి నరసింహారావు ఆధ్వర్యం లో ప్రధాన్ మంత్రి ఉజ్జ్వల యోజన కింద అర్హులైన లబ్ధిదారులు 70 కుటుంబాలకు నూతన గ్యాస్ కనెక్షన్ పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొమ్మల దత్తు పాల్గొని లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. ఈ సందరర్భగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉజ్జ్వల పథకం ద్వారా పేద కుటుంబాల మహిళలకు శుభ్రమైన ఇంధనం అందించడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా జీవన ప్రమాణాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు.బిజెపి రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు రేలంగి శ్రీదేవి, బిజెపి మండల అధ్యక్షులు నాగల శివకుమార్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు కండెల్లి సురేష్ బుట్టి నాగమణి, మండల ఉపాధ్యక్షురాలు ఆకుల నరసవేణి, సునీత వర్మ, పార్టీ సీనియర్ నాయకులు బూర రామచంద్ర రావు, డిహెచ్. పి శాస్త్రి,బోగవెల్లి రామారావు,పడాల హత్తిరామ్,పిచ్చుక రాంబాబు మహిళా కార్యదర్శిలు దొండమోడి శిరీష,రమణి,వి. సత్య తదితరులు పాల్గొన్నారు.

# తేజస్విని అభినందించిన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో వ్యాసరచన పోటీలో ద్వితీయ బహుమతి సాధించిన సీతానగరం మండలం బొబ్బిలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థిని సోడా దాసి తేజస్వినిని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఈరోజు కలెక్టరేట్లో అభినందించి సర్టిఫికెట్ అందజేయడం జరిగింది. కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్ జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన తేజస్వికి 5000 రూపాయల నగదు బహుమతి సర్టిఫికెట్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రేష్మ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రటి చీరలో ముద్దుగుమ్మలా..

## పూజ బ్యూటిఫుల్ ఫొటోస్

అందాల ముద్దుగుమ్మ పూజా హెగ్డే గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా రెడ్ కలర్ చీరలో ఉన్న ఫొటోస్ తన ఇన్ స్టాలో షేర్ చేసింది. ఇవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. హీరోయిన్ పూజా హెగ్డే గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు ఒకప్పుడు వరస సినిమాలు, స్పెషల్ సాంగ్స్‌తో సందడి చేసిన ఈ చిన్నది. ఈ మధ్య కాస్త సైలెంట్ అయ్యిందనే చెప్పాలి. గతంతో పోలిస్తే ప్రస్తుతం ముద్దుగుమ్మకు సినిమా అవకాశాలు చాలా వరకు తగ్గిపోయాయి. ప్రస్తుతం ఈ నటి కోలీవుడ్ హీరో విజయ్ దళపతి సరస జననాయగన్ మూవీ లో నటిస్తుంది. ఒక లైలా సినిమాతో తెలుగు వెండి తెరకు పరిచయమైన ముద్దుగుమ్మ పూజా. ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదిం చుకుంది. తన నటన, అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టు కుంది. సిని మాలు ఫ్లాప్ అయిన ప్పటికీ, ఈ అమ్మడుకు మాత్రం మంచి అవకాశాలే వచ్చాయి. ఈ సినిమా తర్వాత ఈ బ్యూటీ చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. ముఖ్యంగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు అందుకుంది. అల్లు అర్జున్ సరసన దువ్వాడ జగన్నాథం, అరవింద సమేత, మహర్షి, అలా వైకుంఠ పురం , రాధే శ్యామ్, ఇలా చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. టాలీవుడ్ స్టార్ హీరోల అందరి సరసన నటించింది. సంక్రాంతికి ఈ చిన్నది జననాయగన్ మూవీతో అభిమానులను పలకరించనుంది. దీంతో ఈ మూవీ ప్రమోషన్స్ లో పాల్గొన్న ముద్దుగుమ్మ రెడ్ కలర్ చీరలో మెరిసిపోయింది. అదరిపోయే లుక్‌లో తన క్యూట్ నెస్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

సినీ వాయిస్ CINEMA

# ఆ టైంలో చచ్చిపోయా అనుకున్నా..

## తలుచుకుంటే ఇప్పటికీ వణుకు పుడుతుందంటున్న హీరోయిన్



టాలీవుడ్ హీరోయిన్ చాందిని చౌదరి గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. షార్ట్ ఫిల్మ్స్ తో కెరీర్ ప్రారంభించిన ఈ అందాల తార ఇప్పుడు క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. కలర్ ఫొటో సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ ఇటీవలే సంతాన ప్రాప్తిరస్తు అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. తెలుగు అమ్మాయిలు ప్రస్తుతం వరుసగా సినిమా అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతున్నారు. వారిలో చాందిని చౌదరి ఒకరు. షార్ట్ ఫిలిమ్స్ నుంచి హీరోయిన్ గా ఎదిగింది చాందిని. హీరోయిన్ గా కెరీర్ మొదలు పెట్టి అలాగే సహాయక పాత్రల్లోనూ మెప్పిస్తూ రాణిస్తుంది చాందిని చౌదరి. ఇటీవలే సంతాన ప్రాప్తిరస్తూ అనే సినిమాతో ప్రేక్షకులను పలకరించింది. ఈ ముద్దుగుమ్మ హిట్స్, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేస్తుంది ఈ చిన్నది. కాగా ఓ ఇంటర్వ్యూలో చాందిని మాట్లాడుతూ షాకింగ్ విషయాలు బయట పెట్టింది. ఓ సినిమా షూటింగ్ లో భయంకరమైన సంఘటనలు జరిగాయి అని తెలిపింది. ఓ ఇంటర్వ్యూలో చాందిని చౌదరి మాట్లాడుతూ.. విశ్వక్ సేన్ హీరోగా నటించిన గామి షూటింగ్‌లో ఎదుర్కొన్న రెండు భయానక సంఘటనలను పంచుకుంది. హిమాలయాల అద్భుతమైన నేపథ్యంలో చిత్రీకరించిన ఈ చిత్రంలో చాందిని చౌదరి కీలక పాత్రలో నటించింది. ఆ సినిమా షూటింగ్ లో జరిగిన కొన్ని సన్నివేశాలు ఆమెకు జీవితాంతం గుర్తుండిపోతాయని చెప్పుకొచ్చింది. మొదటి సంఘటన డ్రోన్ షాట్ చిత్రీకరణ సమయంలో జరిగిందట. విశ్వక్‌తో కలిసి చాందిని ఒక పర్వతాన్ని ఎక్కవలసి వచ్చింది. ఆ పర్వతాన్ని ఎక్కే రూట్ చాలా టఫ్.. అది ఎక్కే సీన్ లో విశ్వక్ ఎలాంటి లాగేజ్ లేకుండా ఒక్కడే పైకి ఎక్కేవాడు.. కానీ నాకు ఓ మాత్రం బరువైన బ్యాగ్ అంటగట్టారు. దాదాపు 45 నుండి 60 డిగ్రీల వాలు ఉన్న ఆ నిటారు మార్గంలో ఆ బ్యాగ్‌తో ఎక్కడం తనకు సవాలుగా మారిందని చెప్పింది. నేను పైకి ఎక్కుతుంటే ఆ బ్యాగ్ నన్ను వెనక్కి లాగుతోంది. ఒక సమయంలో నేను వెనక్కి పడిపోబోయాను. అప్పుడు బ్యాగ్‌ను వదిలేశాను. అది దొర్లుకుంటూ కిందకు వెళ్లిపోయింది చెప్పింది. ఆ తర్వాత ఆమె మళ్లీ కిందకు వెళ్లి బ్యాగ్‌ను తెచ్చి, ఎంతో కష్టపడి ఆ పర్వతాన్ని ఎక్కి డ్రోన్ షాట్‌ను పూర్తి చేసిందట. ఎంత సమయం పట్టిందో కూడా తనకు గుర్తు లేదని చెప్పుకొచ్చింది. రెండవ సంఘటన, అంతకుమించి భయంకరమైనది, గడ్డకట్టిన సరస్సుపై జరిగింది. అదొక ఎక్స్‌పెడిషన్స్ జరిగే ప్రాంతం. వెళ్లే సమయానికి సరస్సు పూర్తిగా గడ్డకట్టుకుపోయింది. డ్రోన్ షాట్స్ కోసం సరస్సుపై ఒంటరిగా నడుస్తూ వెళ్లాలి. ముందుగా, సినిమా టీమ్ కొంత దూరం వరకు మంచు బలంగా ఉందని చెక్ చేశారు,దాంతో తనను దాని పై వెళ్ళమని చెప్పారు. అయితే, అది షూట్ చేసే సమయంలో.. ఇద్దరు కెమెరామెన్‌లు కెమెరాలతో పాటు ఉన్నారట, పైన డ్రోన్ కూడా ఉంది. అయితే చాందిని నడుస్తూ వెళ్తుండగా, అకస్మాత్తుగా మంచు పగులుతున్న శబ్దం వినిపించిందట. నేను లోపలికి వెళ్తే, ఆ ప్రవాహంలో కొట్టుకుపోతాను. పైకి రావడం అసాధ్యం, అంతా అయిపోయినట్లే అని ఆ క్షణాలను గుర్తుచేసుకుంటూ చేసుకుంది చాందిని. అప్పుడు అందరూ ఒక్కసారిగా నిశ్శబ్దంగా, బిగుసుకుపోయి చూశారు. ఆమె కదల్లేని పరిస్థితిలో ఉండిపోయింది, కదిలితే మంచు పూర్తిగా పగిలిపోతుందని భయం. ఏం చేయాలో తెలియని ఆ క్షణంలో, కొంచెం స్పేస్ ఇవ్వండి, నేను దూకడానికి ప్రయత్నిస్తాను అని చెప్పి, మొదట బ్యాగ్‌ను విసిరివేసిందట. ఆ తర్వాత గట్టిగా ఊపిరి పీల్చుకుని, ఒక్కసారిగా దూకి, అదృష్టవశాత్తు బయటపడ్డా.. నేను నిలబడిన చోట సరిగ్గా ఒక పెద్ద రంధ్రం ఏర్పడిందని చెప్పుకొచ్చింది. ఆ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడటం నిజంగా ఒక అద్భుతమని, దాని గురించి చెప్పేటప్పుడు కూడా తనకు వణుకు పుడుతుందని చాందిని చౌదరి చెప్పుకొచ్చింది. ఇది తన జీవితంలో ఎదురైన అత్యంత భయంకరమైన అనుభవమని ఆమె తెలిపింది.

క్రీడా వాయిస్

# కోహ్లీ ఫ్యాన్స్‌కు పూనకాలే..

## విజయ్ హజారే ట్రోఫీలో కింగ్ మరో వేట



విరాట్ కోహ్లీ ఫ్యాన్స్‌కు ఇదొక అదిరిపోయే న్యూస్. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీలో మరోసారి తన బ్యాట్‌కు పని చెప్పబోతున్నారు. ఇప్పటికే ఈ టోర్నీలో ఢిల్లీ తరపున ఆడిన రెండు మ్యాచ్‌ల్లో కోహ్లీ ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీతో మొత్తం 208 పరుగులు చేసి భీభత్సమైన ఫామ్‌లో ఉన్నారు. విరాట్ కోహ్లీ ఫ్యాన్స్‌కు ఇదొక అదిరిపోయే న్యూస్. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీలో మరోసారి తన బ్యాట్‌కు పని చెప్పబోతున్నారు. ఇప్పటికే ఈ టోర్నీలో ఢిల్లీ తరపున ఆడిన రెండు మ్యాచ్‌ల్లో కోహ్లీ ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీతో మొత్తం 208 పరుగులు చేసి భీభత్సమైన ఫామ్‌లో ఉన్నారు. ఇప్పుడు రైల్వేస్‌తో జరగబోయే ఆరో రౌండ్ మ్యాచ్‌లో కోహ్లీ మరోసారి బరిలోకి దిగనున్నట్లు వార్తలు వస్తున్నాయి. కోహ్లీతో పాటు యువ సంచలనం యశస్వి జైస్వాల్ కూడా ముంబై తరపున కొన్ని మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉంది. క్రిక్‌బజ్ సమాచారం ప్రకారం.. జనవరి 6వ తేదీన ఢిల్లీ, రైల్వేస్ జట్ల మధ్య జరగబోయే కీలక పోరులో విరాట్ కోహ్లీ ఆడబోతున్నారు. జనవరి 11 నుంచి న్యూజిలాండ్‌తో ప్రారంభం కానున్న వన్డే సిరీస్‌కు ముందు కోహ్లీకి ఇది మంచి ప్రాక్టీస్ అని చెప్పొచ్చు. విశేషమేమిటంటే.. కోహ్లీ తన చివరి ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ఆడింది కూడా ఈ రైల్వేస్ జట్టుపైనే. ఇప్పుడు మళ్ళీ అదే జట్టుతో తలపడటం కోహ్లీకి ఒక అరుదైన అనుభూతిని ఇవ్వనుంది. విరాట్‌తో పాటు ముంబై జట్టు తరపున యశస్వి జైస్వాల్ కూడా మూడు మ్యాచ్‌లు ఆడే ఛాన్స్ ఉంది. ఈ విజయ్ హజారే సీజన్‌లో కోహ్లీ ఆడిన తీరు చూస్తుంటే పాత కోహ్లీ గుర్తొస్తున్నాడు. ఆంధ్రాతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 101 బంతుల్లోనే 131 పరుగులు చేసి అద్భుతమైన సెంచరీ బాదాడు. ఇది కోహ్లీకి లిస్ట్-ఎ క్రికెట్‌లో 58వ సెంచరీ. ఇదే ఇన్నింగ్స్ ద్వారా లిస్ట్-ఎ కెరీర్‌లో అత్యంత వేగంగా (330 ఇన్నింగ్స్‌ల్లో) 16,000 పరుగుల మైలురాయిని దాటిన బ్యాటర్‌గా ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఆ తర్వాత గుజరాత్ మీద కూడా 77 పరుగులతో రాణించి తన ఫామ్‌ను నిరూపించుకున్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో ఈసారి సీనియర్ ఆటగాళ్లు పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషం. టోర్నీ ప్రారంభంలో టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ ముంబై తరపున రెండు మ్యాచ్‌లు ఆడి అలరించారు. ఇప్పుడు యశస్వి జైస్వాల్ కూడా ముంబై తరపున మూడు మ్యాచ్‌లు ఆడనున్నారు. టీమిండియా వన్డే జట్టులో శుభ్‌మన్ గిల్ ఉండటంతో జైస్వాల్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం రావడం కష్టమే. అందుకే దేశవాళీ క్రికెట్ ఆడి తన రిథమ్‌ను కాపాడుకోవాలని జైస్వాల్ భావిస్తున్నాడు. మొత్తానికి జనవరి 11న కివీస్‌తో పోరుకు ముందు కోహ్లీ రైల్వేస్‌పై ఎలాంటి విధ్వంసం సృష్టిస్తాడో అని అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఢిల్లీ జట్టుకు ఈ విజయం చాలా కీలకం కాబట్టి, కోహ్లీ బ్యాట్ ఝుళిపిస్తే ఢిల్లీకి తిరుగుండదు.

# వైభవ్ సూర్యవంశీ రేంజే వేరు..

## ఇండియాకు 7300 కిలోమీటర్ల దూరంలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ప్లాన్



2025వ సంవత్సరంలో భారత క్రికెట్‌లో అత్యధికంగా వినిపించిన పేరు, గూగుల్‌లో ఎక్కువగా సెర్చ్ చేయబడిన సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ. కేవలం 13 ఏళ్ల వయసులోనే ఐపీఎల్ కోట్లు కొల్లగొట్టి రికార్డు సృష్టించిన ఈ కుర్రాడు, ఇప్పుడు మరో అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నాడు. 2025వ సంవత్సరంలో భారత క్రికెట్‌లో అత్యధికంగా వినిపించిన పేరు, గూగుల్‌లో ఎక్కువగా సెర్చ్ చేయబడిన సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ. కేవలం 13 ఏళ్ల వయసులోనే ఐపీఎల్ కోట్లు కొల్లగొట్టి రికార్డు సృష్టించిన ఈ కుర్రాడు, ఇప్పుడు మరో అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నాడు. సౌత్ ఆఫ్రికా పర్యటనకు వెళ్లే భారత అండర్-19 జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అయితే అందరూ కొత్త ఏడాది వేడుకలకు సిద్ధమవుతుంటే, వైభవ్ మాత్రం భారత్‌కు 7,300 కిలోమీటర్ల దూరంలో దేశం కోసం పోరాడబోతున్నాడు.

### బెనోనీలో కొత్త ఏడాది వేడుకలు

వైభవ్ సూర్యవంశీ డిసెంబర్ 29 వరకు రాంచీలో విజయ్ హజారే ట్రోఫీ ఆడుతూ బిజీగా గడిపాడు. కానీ డిసెంబర్ 30వ తేదీనే భారత అండర్-19 జట్టుతో కలిసి ఆయన సౌతాఫ్రికాకు విమానం ఎక్కబోతున్నాడు. అంటే జనవరి 1, 2026న వైభవ్ తన కుటుంబానికి దూరంగా, సౌతాఫ్రికాలోని బెనోనీ నగరంలో కొత్త ఏడాదికి స్వాగతం పలకబోతున్నాడు. ఇది కేవలం వేడుక మాత్రమే కాదు, ఒక కెప్టెన్‌గా తన బాధ్యతను మొదలుపెట్టే శుభతరుణం కూడా.

### అదృష్టం కొద్దీ దక్కిన కెప్టెన్సీ

నిజానికి వైభవ్ ఈ పర్యటనకు కెప్టెన్ కాదు. కానీ, రెగ్యులర్ కెప్టెన్ ఆయుష్ మాత్రే, వైస్ కెప్టెన్ విహాన్ మల్హోత్రా ఇద్దరూ గాయపడటంతో, బీసీసీఐ అనూహ్యంగా వైభవ్ సూర్యవంశీకి సారథ్య బాధ్యతలు అప్పగించింది. జనవరి 3 నుంచి సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ మూడు మ్యాచ్‌లకు బెనోనీ నగరం ఆతిథ్యం ఇవ్వనుంది. చిన్న వయసులోనే జట్టును నడిపించే అవకాశం రావడం వైభవ్ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది.

### వరల్డ్ కప్ లక్ష్యంగా ప్రయాణం

సౌతాఫ్రికా పర్యటన ముగిసిన వెంటనే, వైభవ్ సారథ్యంలోని టీమిండియా నేరుగా జింబాబ్వే, నమీబియాకు బయలుదేరుతుంది. అక్కడ జనవరి 15 నుంచి అండర్-19 వరల్డ్ కప్ సమరం మొదలుకానుంది. ప్రపంచకప్‌లో కూడా వైభవ్ తన బ్యాట్‌తో మెరుపులు మెరిపిస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. ఒక పక్క ఐపీఎల్ కాంట్రాక్ట్, మరోపక్క వరల్డ్ కప్ కెప్టెన్సీ.. వైభవ్ సూర్యవంశీకి 2026 సంవత్సరం కెరీర్ పరంగా ఎంతో కీలకం కాబోతోంది. బెనోనీలో జరిగే ఈ వన్డే సిరీస్ వైభవ్ కెప్టెన్సీ నైపుణ్యానికి ఒక పరీక్ష వంటిది. కొత్త ఏడాదిని విజయంతో ప్రారంభించి, వరల్డ్ కప్ ట్రోఫీతో భారత్‌కు తిరిగి రావాలని కోట్లాది మంది క్రికెట్ ప్రేమికులు ఆకాంక్షిస్తున్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com